# ప్రజా తపన

prajathapana.com

*News that matters*




**సత్యం, పవిత్రత,నిస్వార్థం, భూనభోంతరాల్లోని ఏ శక్తీ ఈ సుగుణములతోజాజ్వల్యమానం గా ప్రకాశించే వారి నీడనైనా తాకలేదు. విశ్వమంతా ఒక్కటై ఎదిరించినా వారు ప్రతిఘటించగలరు.**

**- స్వామి వివేకానంద**


సంపుటి :01 సంచిక: 175 మంగళవారం 22 ఆగస్ట్ 2023 మిరియాల. మంజునాథ ఆధ్వర్యంలో పేజీలు :08 ధర :05/-




## అభివృద్ధి, సంక్షేమంలో మాది ప్రజాప్రభుత్వం

**ప్రజా తపన, విజయవాడ:**

అభివృద్ధి, సంక్షేమంలో మాది ప్రజాప్రభుత్వమని ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు.మీ సంతోషం, మీ భవిష్యత్తు మన ప్రభుత్వ బాధ్యత అన్నారు. విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఏపీఎన్జీవో అసోసియేషన్ (ఆంధ్రప్రదేశ్ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం) 21 వ రాష్ట్ర మహా సభలకు సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి హాజరయ్యారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఏమన్నారంటే..

ఏపీ ఎన్జీవోల సంఘం 21వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాల సందర్భంగా సంఘంలో సభ్యులందరికీ, ఇక్కడికి వచ్చిన ప్రతి ఒక్కరికీ, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉద్యోగులందరికీ నా

02

## "క్రొత్త గాఉద్యోగాల లో నియమితులు అయిన వారు జాతీయ విద్య విధానం అమలు లో ఒక ముఖ్య పాత్ర నుపోషించనున్నారు"

**మధ్య ప్రదేశ్ రోజ్ గార్ మేళా ను ఉద్దేశించి ప్రసంగించిన ప్రధాన మంత్రి**

**"ఇప్పుడున్న ప్రభుత్వంపాఠ్య ప్రణాళిక లో ప్రాంతీయ భాషా పుస్తకాల కు ప్రాధాన్యాన్నిఇస్తున్నది"**

**"నిర్ణయాల నుసకారాత్మకమైన ఆలోచనల తో, సరియైన ఉద్దేశ్యం తో మరియు పూర్తి చిత్తశుద్ధి తో తీసుకొన్నప్పుడు యావత్తుపరిసరాల లో సానుకూలత నిండిపోతుంది"**

**"విశ్వకర్మ ల యొక్క సాంప్రదాయక కౌశలాన్ని 21వ శతాబ్దం అవసరాల కు అనుగుణం గా మలచడం కోసం పిఎమ్విశ్వకర్మ యోజన ను రూపొందించడమైంది"**



**ప్రజా తపన, న్యూఢిల్లీ :**

మధ్య ప్రదేశ్ రోజ్ గార్ మేళా ను ఉద్దేశించి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వీడియో లింక్ మాధ్యం ద్వారా ప్రసంగించారు.సభికుల ను ఉద్దేశించి ప్రధాన మంత్రి మాట్లాడుతూ, ఈ రోజు న నియామక లేఖ లను అందుకొంటున్న వ్యక్తులు ఈ చరిత్రాత్మకమైనటువంటి కాలం లో విద్య బోధన తాలూకు ముఖ్యమైన కర్తవ్య పాలన లో అడుగిడుతున్నారని పేర్కొన్నారు. దేశాభివృద్ధి లో జాతీయ గుణగణాల పాత్ర కీలకం అని వివరిస్తూ, ఎర్ర కోట నుండి తాను ఇచ్చిన ఉపన్యాసం గురించి ప్రధాన మంత్రి ప్రస్తావించి ఈ రోజు న ఉద్యోగాల ను అందుకొంటున్న వారంతా భారతదేశం యొక్క భావి తరాల ను తీర్చిదిద్దేటటువంటి, వారిని ఆధునికులు గా తీర్చిదిద్దేటటువంటి మరియు వారి కి ఒక క్రొత్త దిశ ను ఇచ్చేటటువంటి బాధ్యత ను స్వీకరిస్తున్నారు అని స్పష్టం చేశారు. రోజ్ గార్ మేళా లో భాగం గా ఈ రోజు న మధ్య ప్రదేశ్ లో ప్రాథమిక పాఠశాల ల ఉపాధ్యాయులు గా నియమితులైన అయిదున్నర వేల మంది కి పైగా అభ్యర్థుల కు ఆయన తన శుభాకాంక్షల ను తెలియ జేశారు. గడచిన మూడు సంవత్సరాల లో మధ్య ప్రదేశ్ లో సుమారు ఏభై వేల మంది గురువుల ను నియమించడమైందని కూడా ప్రధాన మంత్రి వెల్లడిస్తూ, ఈ కార్యాని కి గాను రాష్ట్ర ప్రభుత్వాని కి అభినందనల ను వ్యక్తం చేశారు.

నూతనం గా నియమితులైన వ్యక్తులు 'జాతీయ విద్య విధానం' అమలు లో ఒక ముఖ్య పాత్ర ను పోషించనున్నారు అని ప్రధాన మంత్రి అన్నారు. అభివృద్ధి చెందిన దేశం గా భారతదేశం అనేటటువంటి ఒక సంకల్పాన్ని సాకారం చేయడం లో వారి తోడ్పాటు ఎంతో ప్రధానమైందని ఆయన చెప్తూ, రాబోయే కాలాని కి చెందిన సాంకేతిక విజ్ఞానాని కి, అలాగే సాంప్రదాయక జ్ఞానాని కి

02

## మౌంట్ తెలు శిఖర ఆరోహణకు ఎన్‌సిసి విద్యార్థుల పర్వతారోహణ యాత్ర ప్రారంభం



**ప్రజా తపన, న్యూఢిల్లీ :**

బాల& బాలికల నేషనల్ కేడెట్ కార్ప్స్ మౌంట్ తెలు శిఖర పర్వతారోహణ యాత్రను న్యూఢిల్లీలో ఆగస్టు 21, 2023న ఎన్‌సిసి డిజి లెఫ్టినెంట్ జనరల్ గుర్‌బీర్ పాల్ సింగ్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ బృందంలో వివిధ డైరెక్టొరేట్లకు చెందిన ఐదుగురు అధికారులు, 17మంది శాశ్వత ఇనస్ట్రక్టర్లు, 26మంది (13 మంది బాలురు %ల% 13మంది బాలికలు ఉన్నారు. ఈ బృందం 2023 సెప్టెంబర్ మూడవ వారంలో మౌంట్ తెలూ శిఖరాన్ని అధిరోహించేం దుకు ప్రయత్నిస్తుంది.

ఇది 1970 నుంచి 86వ ఎన్‌సిసి క్యాడెట్స్ పర్వతారోహణ యాత్ర. ఉత్తరాఖండ్‌లోని గఢ్‌వాల్ హిమాలయ గంగోత్రి శ్రేణిలో 6,002 మీ / 19,692 అడుగుల ఎత్తులో మౌంట్ తెలు శిఖరం ఉంది.

క్యాడెట్లు అందరూ విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ, ప్రశాంతత, ధైర్యం, వృత్తి నైపుణ్యం, దృఢ సంకల్పంతో సవాళ్ళను ఎదుర్కోవాలని డిజి ఎన్‌సిసిసి వారికి ఉద్బోధించారు. క్యాడెట్లు సాహస కార్యక్రమాల్లో పాల్గొనేందుకు పుష్కలంగా అవకాశాలు కల్పిస్తూ యువత అభివృద్ధిలో ఎన్‌సిసి ముందంజలో ఉందని ఆయన తెలిపారు.

# భారత్ అమెరికా తొలి జాయింట్ కాల్

**మైటీ శాఖ-ఎన్ఎస్ఎఫ్ పరిశోధన సహకారం కింద ప్రతిపాదనలకు ఆహ్వానం**

**ప్రజా తపన, న్యూఢిల్లీ :**



ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖ (మైటీ) - నేషనల్ సైన్స్ ఫౌండేషన్ (ఎన్ఎస్ఎఫ్) పరిశోధన సహకారం కింద ప్రతిపాదనల కోసం తన 1వ జాయింట్ కాల్‌ని ప్రకటించింది. మైటీ శాఖ-ఎన్ఎస్ఎఫ్ మే 2023లో పరిశోధన సహకారంపై ఇంప్లిమెంటేషన్ అరేంజ్‌మెంట్ (ఐఏ)పై సంతకం చేసింది. జూన్ 2023లో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అమెరికా పర్యటన సందర్భంగా భారత ప్రభుత్వం మరియు యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా చేసిన సంయుక్త ప్రకటనలో ప్రధానంగా ప్రకటించబడినట్లుగా ఈ మైటీ - ఎన్ఎస్ఎఫ్ సహకార పరిశోధన అవకాశం పరస్పర ఆసక్తి ఉన్న రంగాలలో ఆవిష్కరణలు మరియు ఆవిష్కరణలపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తుంది. తొలి జాయింట్ కాల్‌లో, సెమీకండక్టర్ పరిశోధన, తరువాతి తరం కమ్యూనికేషన్ టెక్నాలజీలు/ నెట్‌వర్క్‌లు/ సిస్టమ్స్, సైబర్-సెక్యూరిటీ, సస్టైనబిలిటీ మరియు గ్రీన్ టెక్నాలజీస్ మరియు ఇంటెలిజెంట్ ట్రాన్స్‌పోర్టేషన్ సిస్టమ్స్‌లోని ప్రతిపాదనలు పరిగణించబడతాయి. ప్రతిపాదనల సమర్పణ 21, ఆగస్టు, 2023 నుండి ప్రారంభమవుతుంది. ప్రతిపాదన సమర్పణకు చివరి తేదీ 05, జనవరి, 2024. ఈ ఉమ్మడి చొరవ ద్వారా ప్రోటోటైప్‌ల అభివృద్ధి, పైలట్ స్కేల్

02

# చంద్రునిపై చంద్రయాన్-3 లాండింగ్

**చంద్రునిపై బుధవారం నాడు చంద్రయాన్-3 లాండింగ్ సంసిద్ధతపై తాజా పరిస్థితిని కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర ప్రసాద్ కు వివరించిన ఇస్రో చైర్మన్**

**ప్రజా తపన, న్యూఢిల్లీ :**



భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ- ఇస్రో ఛైర్మన్, అంతరిక్ష శాఖ కార్యదర్శి డాక్టర్ ఎస్. సోమనాథ్... సైన్స్, టెక్నాలజీ, పీఎంఓ ఎంఓఎస్ , పర్సనల్, పబ్లిక్ గ్రీవెన్స్, పెన్షన్స్, అటామిక్ ఎనర్జీ, స్పేస్ శాఖల కేంద్ర సహాయ మంత్రి (స్వతంత్ర బాధ్యత) డాక్టర్ జితేంద్ర సింగ్ తో న్యూ ఢిల్లీలో సమావేశమయ్యారు. 23 ఆగస్టు 2023 సాయంత్రం చంద్రయాన్ ల్యాండింగ్ కోసం చంద్రయాన్-3 స్థితి, సంసిద్ధతను ఆయనకు తెలియజేశారు.

చంద్రయాన్-3 పనితీరుపై మంత్రికి ఇస్రో చైర్మన్ వివరించారు. అన్ని వ్యవస్థలు సంపూర్ణంగా పనిచేస్తున్నాయని, బుధవారం ఎటువంటి ఆపత్కర పరిస్థితులు ఎదురుకావని చెప్పారు. మరో రెండు రోజుల్లో చంద్రయాన్-3 పనితీరును నిశితంగా నిరంతరం పర్యవేక్షిస్తారు. ల్యాండింగ్ చివరి సీక్వెన్స్ రెండు రోజుల ముందు లోడ్ అవుతుందని ఇస్రో చైర్మన్ వివరించారు.

# హొసూరు కథలగంప

**1.ప్రశ్న. మీకు అసలు సాహిత్య పరిచయం ఎలా అబ్బింది.**

జవాబు.సహజంగానే అబ్బింది మాది వ్యవసాయ కుటుంబం అందువల్ల నేను ఎక్కువ మంది వ్యవసాయ కూలీలతో కలిసి పనిచేసేవాడిని అక్కడే నాకు జానపదులు గానపదులు, జ్ఞానపదులు పరిచయం అయ్యారు. పదవ తరగతిలోనే చిన్నచిన్న కవితలు రాసేవాడిని. ఇక హొసూరు రచయితల సంఘంలో సభ్యునిగా చేరటం సా వేం రమేష్ గారి పరిచయం నన్ను రచయితగా నిలబెట్టాయి.

**2.ప్రశ్న. నేరుగా రోగులకు వైద్యం అందిస్తున్నారు, మరి సాహిత్యం ద్వారా కూడా మానసిక వైద్యం అందిస్తున్నారని మేం భావిస్తున్నాం మీరేమంటారు.**

జవాబు.అవునంటాను ఇందుకు సాక్ష్యం పాటకుల నుండి వస్తున్న స్పందనలే

**3.ప్రశ్న.ఇంతవరకూ ఎన్ని పుస్తకాలు ప్రచురించారు, దాతలు ఎలాంటి సహకారం అందిస్తున్నారు.**

జవాబు.ఇప్పటివరకు ఐదు కథా సంపుటాలు రెండు వ్యాస సంకనాలు ప్రచురితమైనాయి మొదటి కథ సంపుటి" తెల్లకోక్కర్ల తెప్పం" ఆర్ ఎం ఉమామహేశ్వరరావు గారు తిరుపతి మరియు మా రచయితల సంఘం వాళ్ళ సహాకారంతో ప్రచురితమైంది. ఇక" కైవారం నారాయణ తాత గారి రచనలు చిరు పరిశీలన" అనే నా వ్యాస సంకలనం స్థానికంగా ఉన్నటువంటి తాత గారి భక్తులు కొందరు సహాయం చేశారు. మిగతా వాటిని నా సొంత డబ్బులతోనే ప్రచురించాను.
మా" ఊరు"...." నవ్వు "అనే నవలలు పత్రికల్లో ప్రచురి ప్రచురితమైనాయి వాటిని ప్ర ప్రచురించాల్సి ఉంది .ఇకపోతే బస్తీ యువక బృందం తరపున ఇప్పటివరకు 16 కవితా సంకలనాలకు సంకలనకర్తగా వ్యవహరించాను.

**4.ప్రశ్న.హొసూరు ప్రాంతం తెలుగుకు ఒక వీరగడ్డ అని అంటారు. ప్రస్తుతం తెలుగు పరిస్థితి ఎలా ఉంది మీ ప్రాంతంలో**

జవాబు. అక్షర సత్యం 2006న తమిళనాడు ప్రభుత్వం తీసుకొచ్చిన కంపల్సరీ చట్టం తో ఇక్కడ తెలుగుబడీలన్నీ పూర్తిగా మూతబడ్డాయి ఇప్పటి పరిస్థితి చాలా ఘోరంగా ఉంది .

**5.ప్రశ్న.కథలు కన్నడంలోకి అనువాదం అయ్యాయి. మరి కవిత్వం.**

జవాబు. ఆటాడుకుందాం రా ..కథా సంపుటి కర్ణాటక ప్రభుత్వ రంగ సంస్థ కూవెంపు భాషా భారతి చే కన్నడంలోకి అనుభవదింపబడింది
కైవారం నారాయణ తాత గారి రచనలు చిరు పరిశీలన .కూడా కన్నడ భాషలోకి అనువదింపబడ్డాయి. ఇప్పటివరకు నేను ఒక కవిత సంకలనం కూడా తీసుకురాలేదు .

**6.ప్రశ్న.మీ సాహిత్యం మీద ఎలాంటి పరిశోధనలు జరుగుతున్నాయి.**

జవాబు.మద్రాస్ యూనివర్సిటీలో పీహెచ్డీ పూర్తయింది .ఇక పోతే కుప్పం ద్రవిడ యూనివర్సిటీ వెంకటేశ్వర యూనివర్సిటీలో ప్రస్తుతానికి జరుగుతున్నాయి.

**7.ప్రశ్న.అసలు మీకు సమయం ఎలా కుదురుతుంది కథ,నవల, కవిత్వం రాయడానికి.**

జవాబు. ప్రతి మనిషికి రోజుకు 24 గంటల సమయమే ఉంటుంది మనం సమయాన్ని ఎలా సద్వినియోగం చేసుకోవాలనేది మనమే నిర్ణయించుకోవాలి నాకైతే ఇలానే దొరికింది.

**8.ప్రశ్న.మీ రచనలకు పాఠకలోకం నుంచి ఎలాంటి స్పందన వచ్చింది.**

జవాబు. అద్భుతమైన స్పందనలు వచ్చాయి ఆంధ్ర తెలంగాణతో పాటు అమెరికా నుండి కూడా జైదీర్ తిరుమలరావు గోరేటి వెంకన్న పలమనేరు బాలాజీ లాంటి చాలామంది సాహితీవేత్తలను మా ఇంటి దాకా రప్పించాయి నా రచనలు.

**9.ప్రశ్న. తెలుగులో మీరంటే గుర్తు తెప్పించే రచన అంటే మీ రచనల్లో ఏది చెబుతారు.**

జవాబు. తెల్ల కోక్కర్ల తెప్పం ఆటాడుకుందాం రా.....

**10.ప్రశ్న.ప్రస్తుతం ఏం రాస్తున్నారు.**

జవాబు. కవిత్వం.

**పరిచయబాధ్యులు**
**డా. కె. ఉమాదేవి**
**సంపాదకులు, ప్రజాతపన**
**9491136603**

**పరిచయం. అగరం వసంత్**
**హొసూరు.**
**తమిళనాడు.**
**9488330209**

## ఏయూ తెలుగు విభాగం ఆధ్వర్యంలో తెలుగు భాషా వారోత్సవాలు

**ప్రజా తపన , అమరావతి**

ఆంధ్రప్రదేశ్ అధికార భాషాసంఘం మరియు తెలుగు భాషాభివృద్ధి ప్రాధికారసంస్థ,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉత్తర్వులను అనుసరించి
ఆంధ్రవిశ్వకళాపరిషత్, తెలుగు విభాగం ఆధ్వర్యంలో ఆగస్టు 29 న కళా ప్రపూర్ణ గిడుగు రామమూర్తి పంతులు గారి జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవాన్ని జరుపుకుంటున్న తరుణంలో తెలుగు భాషా వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలుగు శాఖాధిపతి ఆచార్య జర్రా అప్పారావు తెలియజేసారు.ఆగస్టు 23 నుండి 29 వరకు ప్రతిరోజు మధ్యాహ్నం 2 గంటలనుండి సాయింత్రం 5 గంటల వరకు వారం రోజులు తెలుగు భాషా వారోత్సవాలు ఆంధ్ర విశ్వకళాపరిషత్ తెలుగు విభాగ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్నట్లు తెల్పారు.ఇందులో విశాఖపట్నంలోని అన్ని కళాశాలల విద్యార్థులు పాల్గొనవచ్చని వారోత్సవాల ముగింపురోజు విజేతలకు బహుమతులు,ప్రశంసా పత్రాలు ప్రధానం చేయబడతాయని వివరించారు. తెలుగు భాషా వారోత్సవ వివరాలను ఆచార్య జర్రా అప్పారావు వివరిస్తూ 23 వ తేది బుధవారం వ్యాసరచన పోటీలు,24 వ తేదీ గురువారం వక్తృత్వ పోటీలు,25 వ తేదీ శుక్రవారం పద్యపఠనం,26 వ తేదీ శనివారం తెలుగు భాషా సాహిత్యాలపై క్విజ్ ,27వ తేదీ ఆదివారం నిష్ణాతులైన భాషా సాహిత్యవేత్తలు మరియు పుర ప్రముఖులచే చర్చా గోష్టి ,28 వ తేదీ సోమవారం గిడుగు రామమూర్తి రచనలపై ఉపన్యాసాలు,29 వ తేదీ మంగళవారం సమాపనోత్సవ కార్యక్రమం నిర్వహించబడుతుందని వివరించారు.ఈ సమానోత్సవ కార్యక్రమానికి ఆంధ్రవిశ్వకళాపరిషత్ తెలుగు శాఖాధిపతి ఆచార్య జర్రా అప్పారావు అధ్యక్షత వహిస్తుండగా ముఖ్యఅతిథిగా ఆర్ట్స్ %డ% కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఏ నరసింహారావు,విశిష్ట అతిథులుగా ఆచార్య వెలమల సిమ్మన్న,ఆచార్య జి యోహాన్ బాబు,ఆత్మీయ అతిథులుగా డా దామెర వెంకట సూర్యారావు,డా పరవస్తు ఫణిశయనసూరి హాజరవుతారని తెలియజేసారు.

## భారత్ అమెరికా తొలి జాయింట్ కాల్

(మొదటిపేజీ తరువాయి)

ప్రదర్శనలు, ఫీల్డ్ విస్తరణ మరియు సాంకేతిక బదిలీని వేగవంతం చేయడం వంటి అంశాలలో సాంకేతికత అభివృద్ధి చెందుతుంది. అమెరికా మరియు భారతదేశ పరిశోధకుల ప్రతిపాదిత బృందాలు తమ ప్రాజెక్ట్‌ల విజయానికి వనరులు మరియు నైపుణ్యం అందుబాటులో ఉన్నాయని నిర్ధారించుకోవడానికి టెస్ట్ బెడ్ ప్రొవైడర్లు, స్థానిక సంఘాలు మరియు పరిశ్రమ భాగస్వాములతో తగిన భాగస్వామ్యాన్ని అభివృద్ధి చేయడానికి బాగా ప్రోత్సహించబడ్డాయి. మైటీ, ఎన్ఎస్ఎఫ్ మరియు అమెరికా రాయబార కార్యాలయ అదనపు కార్యదర్శి శ్రీ భువనేష్ కుమార్ మరియు ఇతర సీనియర్ అధికారుల సమక్షంలో ఈరోజు మైటీ కార్యదర్శి శ్రీ అల్కేష్ కుమార్ శర్మ మరియు ఎన్ఎస్ఎఫ్ డైరెక్టర్ డాక్టర్ పంచనాథన్ సంయుక్తంగా ఈ ప్రకటన చేశారు.

## భారతీయకుటుంబ అనుమానాస్పద మృతి

**న్యూయార్క్:**

ఆరేళ్ల కుమారుడితో పాటు భారతీయ దంపతులు అనుమానాస్పద రీతిలో మృతిచెందిన ఘటన అమెరికాలోని మేరీల్యాండ్‌లో వెలుగుచూసింది. దీనిని డబుల్ మర్డర్-సూసైడ్‌గా పోలీసులు అనుమానిస్తున్నారు. మేరీల్యాండ్ బాల్టిమోర్ కౌంటీలోని తమ నివాసంలో భార్యాభర్తలు, వారి కుమారుడు ఒంటిపై తుపాకీ గాయాలతో విగతజీవులుగా పడి ఉన్నట్టు పోలీసులు వెల్లడించారు. వీరిని యోగేశ్ హెచ్ నాగరాజప్ప (37), ప్రతిభ వై అమర్‌నాథ్ (37), యశ్ హోనాల్ (6)గా గుర్తించినట్టు బాల్టిమోర్ కౌంటీ పోలీస్ అధికార ప్రతినిధి ఆంథోనీ షెల్టాన్ తెలిపారు. ఈ ఘటనను డబుల్ మర్డర్-సూసైడ్‌గా భావిస్తున్నామని, కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టామని వివరించారు. ప్రతి ఒక్కరి శరీరంపై తుపాకి గాయాలున్నట్టు చెప్పారు. ఇక, మంగళవారం సాయంత్రం చివరిసారిగా ఈ కుటుంబాన్ని చివరిసారిగా చూసినట్టు స్థానికులు తెలిపారని, మరణానికి దారితీసిన కారణాలు, తీరును గుర్తించేందుకు శవపరీక్షలను నిర్వహించనున్నట్లు పోలీసులు తెలిపారు. తన కుమారుడు, భార్యను తుపాకీతో కాల్చి యోగేశ్ బలవన్మరణానికి పాల్పడ్డాడని అనుమానిస్తున్నారు. 'భయంకరమైన చర్యతో ప్రాణాలు పోగొట్టుకోవడం హృదయవిదారకం.. ఇది చాలా బాధించింది... బాధిత కుటుంబం, భారతీయ కమ్యూనిటీకి మేము అన్ని విధాలుగా సహాయం చేస్తాం' అని బాల్టిమోర్ కౌంటీ ఎగ్జిక్యూటివ్ జానీ ఓల్స్‌జ్విస్కీ చెప్పారు. అయితే, ఈ ఘటన కారణంగా చుట్టుపక్కల ప్రజలకు ఎటువంటి ప్రమాదం లేదని పోలీసులు పేర్కొన్నారు. కర్ణాటకలోని దేవెనగెరి జిల్లా జాగలూర్ తాలూకా హ్లలెకల్లు గ్రామానికి చెందిన యోగేశ్ గత కుటుంబం గత తొమ్మిదేళ్లుగా మేరీల్యాండ్‌లో నివసిస్తోంది. యోగేశ్ తల్లి శోభ మాట్లాడుతూ.. తన కుమారుడికి 9 ఏళ్ల కిందట వివాహం జరిగిందని, అప్పటి నుంచి కొడుకు, కోడలు అక్కడే ఉంటున్నారని చెప్పారు. అమెరికాలోని వేరే ప్రాంతంలో ఉన్న తన చిన్న కుమారుడికి పోలీసులు ఫోన్ చేసిన ఈ ఘటన గురించి సమాచారం ఇచ్చారు.. ఆ తర్వాత వాడు మాకు ఫోన్ చేసి చెప్పాడు.. కానీ, కారణం ఏంటో మాకు తెలియదు' అని ఆమె కన్నీటి పర్యంతమయ్యారు. ఎలా ఎప్పుడు జరిగిందో మాకు తెలియదు.. కొడుకు, కోడలు, మనవడు చనిపోయాడని మాత్రమే తెలిసింది... వాళ్లను ఎవరైనా చంపేశారా? లేక వాళ్లే ఆత్మహత్య చేసుకున్నారా? ఏం జరిగిందో సమాచారం లేదు' అని యోగేశ్ తల్లి ఆవేదన వ్యక్తం చేశారు. వారి మృతదేహాలను భారత్‌కు రప్పించే ఏర్పాట్లు చేయాలని కేంద్రం, కర్ణాటక ప్రభుత్వాన్ని ఆమె అభ్యర్థించారు. ఘటన జరిగిన మూడు రోజులైనా తాము ఇంత వరకూ మృతదేహాలను చూడలేదని వాపోయారు. కొద్ది రోజుల కిందట తనకు ఫోన్ చేసి.. అంతా బాగానే ఉందని యోగేశ్ చెప్పాడని ఆమె తెలిపారు. ఏదైనా సమస్య ఉందా? అనేది తనకు అస్సలు తెలియదని యోగేశ్ తల్లి రోదించారు.

## "క్రొత్త గాఉద్యోగాల లో నియమితులు అయిన వారు జాతీయ విద్య విధానం అమలు లో ఒక ముఖ్య పాత్ర నుపోషించనున్నారు"

(మొదటిపేజీ తరువాయి)

సమానమైన ప్రాముఖ్యాన్ని ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. మాతృ భాష లో విద్య బోధన పరం గా పురోగతి ని సాధిస్తూనే, ప్రాథమిక విద్య రంగం లో ఒక నూతన పాఠ్యక్రమాని కి సైతం రంగాన్ని సిద్ధం చేయడమైందని ఆయన అన్నారు. ఇంగ్లీషు అంటే తెలియనటువంటి విద్యార్థుల కు మాతృభాష లో చదువు చెప్పకపోవడం అనేది ఘోరమైన అన్యాయం అని ఆయన అంటూ, పాఠ్య ప్రణాళిక లో పుస్తకాల ను ప్రాంతీయ భాషల లో తీసుకు రావడానికి ప్రస్తుత ప్రభుత్వం శ్రద్ధ ను తీసుకొంటోంది అని తెలియ జేశారు. ఈ విధానం దేశం లో విద్య వ్యవస్థ లో ఒక పెద్ద మార్పునకు ఆధారం అవుతుంది అని ఆయన చెప్పారు.

"నిర్ణయాల ను సకారాత్మకమైన ఆలోచనల తో, సరి అయినటువంటి ఉద్దేశ్యం తో, పూర్తి నిజాయితీ తో తీసుకొన్నప్పుడు యావత్తు పరిసరాలు సకారాత్మకత తో నిండిపోతాయి" అని ప్రధాన మంత్రి వ్యాఖ్యానించారు. అమృత కాలం లోని ఒకటో సంవత్సరం లో రెండు సకారాత్మకమైన కబురు లు అందాయి అని ఆయన నొక్కి చెప్తూ, ఆ కబురుల లో ఒకటి పేదరికం తగ్గడం మరియు రెండో కబురు దేశం లో సమృద్ధి వృద్ధి చెందడం అని పేర్కొన్నారు. ఒకటో అంశం నీతి ఆయోగ్ నివేదిక లో వెల్లడి అయింది. కేవలం అయిదు సంవత్సరాల లో 13.5 కోట్ల మంది భారతీయులు పేదరికం నుండి బయటపడ్డారు. రెండో విషయం ఏమిటి అంటే, ఈ సంవత్సరం లో దాఖలైన ఆదాయపు పన్ను రిటర్నుల సంఖ్య తో గత తొమ్మిది సంవత్సరాల కాలం లో ప్రజల సగటు ఆదాయం లో భారీ వృద్ధి ఉందన్న విషయాన్ని తెలియజేసింది అనేదే అని ప్రధాన మంత్రి అన్నారు. ఐటీఆర్ డాటా ను బట్టి చూస్తే, 2014 వ సంవత్సరం లో సుమారు 4 లక్షల రూపాయలు గా ఉన్న సగటు ఆదాయం కాస్తా 2023 వ సంవత్సరం లో 13 లక్షల రూపాయల కు వృద్ధి చెందింది అని ప్రధాన మంత్రి వివరించారు. అల్పాదాయ సమూహం నుండి ఉన్నత ఆదాయ సమూహం లోకి చేరుకొన్న ప్రజల సంఖ్య కూడా వృద్ధి చెందింది అని ఆయన తెలిపారు. ఈ సంఖ్య లు పెరుగుతున్న ఉద్యోగ అవకాశాలు పెరుగుతున్నాయని, దేశం లోని ప్రతి ఒక్క రంగం తొణికిసలాడుతున్న ఉత్సాహం తో బలపడుతోంది అంటూ పూచీ ని ఇస్తున్నాయి అని ప్రధాన మంత్రి స్పష్టం చేశారు.

ఆదాయం పన్ను రిటర్నుల తాలూకు క్రొత్త సంఖ్యల ను గురించి ప్రధాన మంత్రి ప్రస్తావిస్తూ, ఇది దేశ పౌరుల కు ప్రభుత్వం పట్ల నిరంతరం గా పెరుగుతున్న విశ్వాసాన్ని చాటుతోంది అన్నారు. ఈ కారణం గా పౌరులు వారి పన్నుల ను నిజాయతీ తో చెల్లించడం కోసం పెద్ద సంఖ్య లో ముందుకు వస్తున్నారు, వారి పన్నుల తాలూకు ప్రతి ఒక్క పైసా ను దేశం యొక్క అభివృద్ధి కై ఖర్చుపెట్టడం జరుగుతోంది అనే విషయం వారికి తెలుసు, 2014 వ సంవత్సరాని కంటే పూర్వం పదో స్థానం లో ఉన్న ఆర్థిక వ్యవస్థ ఇప్పుడు అయిదో స్థానాని కి చేరుకొందన్న విషయం కూడా వారికి తెలుసు అని ఆయన అన్నారు. 2014 వ సంవత్సరం కంటే పూర్వం కాలం లో కుంభకోణాలు మరియు అవినీతి పెచ్చరిల్లాయిబీ ఆ కాలం లో పేదల హక్కుల ను వారు దక్కించుకొనే లోపే అవి దోపిడి కి గురి అయ్యాయి అన్న సంగతి ని దేశ పౌరులు మరువ జాలరు అని ప్రధాన మంత్రి అన్నారు. "ప్రస్తుతం పేదల కు దక్కవలసిన ధనమంతా నేరు గా వారి ఖాతాల లోకి చేరుతోంది" అని ప్రధాన మంత్రి అన్నారు.

వ్యవస్థ లో లీకేజి ని అడ్డుకొన్న ఫలితం గా పేదల సంక్షేమం పై వెచ్చించవలసిన మొత్తాన్ని పెంచే వీలు ప్రభుత్వాని కి కలిగింది అని ప్రధాన మంత్రి అన్నారు. అంత పెద్ద స్థాయి లో పెట్టిన పెట్టుబడి దేశం లో మూల మూల న ఉపాధి అవకాశాల ను సృష్టించింది అని ఆయన చెప్తూ, ఈ సందర్భం లో కామన్ సర్వీస్ సెంటర్ ను గురించి ఉదాహరణ గా పేర్కొన్నారు. 2014 వ సంవత్సరం నాటి నుండి గ్రామాల లో 5 లక్షల క్రొత్త కామన్ సర్వీస్ సెంటర్ లను ఏర్పాటు చేయడం జరిగింది, మరి ఆ తరహా కేంద్రం ఒక్కొక్కటి ఇవాళ ఎంతో మంది కి బ్రతుకు తెరువు ను కల్పిస్తోంది అని ఆయన వెల్లడించారు. "దీని అర్థం పేద ల, పల్లె ల సంక్షేమం తో పాటే ఉపాధి అవకాశాల సృష్టి కూడాను" అని ఆయన వివరించారు.

విద్య, నైపుణ్యాభివృద్ధి మరియు ఉపాధి కల్పన రంగాల లో అనేక ఫలితాల ను అందించేటటువంటి విధానాల తోను మరియు నిర్ణయాల తోను ప్రస్తుతం కృషి జరుగుతున్నదని ప్రధాన మంత్రి అన్నారు. స్వాతంత్ర్య దినం నాడు ప్రధాన మంత్రి ఎర్ర కోట నుండి తాను ఇచ్చిన ప్రసంగం లో ప్రకటించిన పిఎమ్ విశ్వకర్మ యోజన ను గురించి ప్రస్తావించి, సదరు పథకం ఈ దృష్టికోణం యొక్క ప్రతిబింబమే అన్నారు. విశ్వకర్మ ల సాంప్రదాయిక ప్రావీణ్యాల ను 21వ శతాబ్దం అవసరాల కు అనుగుణం గా మలచడానికే పిఎమ్ విశ్వకర్మ యోజన ను రూపొందించడం జరిగింది అని ఆయన పేర్కొన్నారు. ఈ పథకం కోసం సుమారు 13 వేల కోట్ల రూపాయల ను వెచ్చించడం జరుగుతుంది. మరి ఇది 18 వివిధ రకాల నేర్పుల ను కలిగివుండేటటువంటి వారి కి ప్రయోజనకరం గా ఉంటుంది అని శ్రీ నరేంద్ర మోదీ తెలియ జేశారు. ఈ పథకం సమాజం లో ఒక వర్గం యొక్క ప్రాముఖ్యాన్ని గురించి చర్చ జరిగినప్పటికీ ఆ వర్గం యొక్క స్థితి ని మెరుగు పరచడాని కి ఎటువంటి తదేక ప్రయాస జరుగని అటువంటి వారి విషయం లో మేలు ను చేస్తుంది అని ప్రధాన మంత్రి నొక్కి చెప్పారు. విశ్వకర్మ పథకం లో భాగం గా లబ్ధిదారుల కు శిక్షణ తో పాటు వారు ఆధునిక పనిముట్టుల ను కొనుగోలు చేయవడం కోసం వౌచర్ లను కూడా ఇవ్వడం జరుగుతుంది అని ప్రధాన మంత్రి తెలిపారు. "యువతీ యువకుల కు వారి నేర్పుల కు మరింత మెరుగులు దిద్దుకొనేందుకు అనేక అవకాశాలు పిఎమ్ విశ్వకర్మ ద్వారా లభిస్తాయి" అని ప్రధాన మంత్రి చెప్పారు.

ప్రధాన మంత్రి తన ప్రసంగం ముగింపు లో ఈ రోజు న ఉపాధ్యాయులు గా అయిన వారు కఠోర శ్రమ ద్వారా ఈ స్థానాని కి చేరుకొన్నారని పేర్కొంటూ, వారు నేర్చుకొనే ప్రక్రియ ను కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం రూపొందించినటువంటి ఆన్ లైన్ లర్నింగ్ ప్లాట్ ఫార్మ్ - ఐజిఒటి కర్మయోగి ని గురించి ఆయన ప్రముఖం గా పేర్కొంటూ, ఉద్యోగాల లో క్రొత్త గా నియమితులైన వారు ఈ సదుపాయాన్ని గరిష్ఠ స్థాయి లో వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# అభివృద్ధి, సంక్షేమంలో మాది ప్రజాప్రభుత్వం

(మొదటిపేజీ తరువాయి)

అభినందనలు, శుభాకాంక్షలు.
సంక్షేమాన్ని అందించడంలో, అభివృద్ధిని పంచిపెట్టడంలో, సేవా ఫలాలను ప్రజలదాకా తీసుకువెళ్లడంతో ప్రజా ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధులు ఉద్యోగులు.
ఈ రోజు నిర్ణయాలు తీసుకునేది, పాలసీలు తీసుకువచ్చేది, రాజకీయ వ్యవస్థ, ముఖ్యమంత్రి. కానీ, అమలు చేసేది ప్రజలకు కావాల్సిన ప్రతి పౌరసేవలను కూడా ప్రజలకు అందించేది మాత్రం మీ భుజస్కందాల మీదే జరుగుతోంది.
కాబట్టి మీ అందరికీ కూడా ఈ సందర్భంగా మరొక్కసారి భరోసా ఇస్తున్నాను. మీ సంతోషం, మీ భవిష్యత్ కూడా మన ప్రభుత్వ ప్రధాన్యతలే అని, అది నా బాధ్యత అని ఈ సందర్భంగా భరోసా ఇస్తున్నాను.
ఈ రోజు ప్రభుత్వం అనే కుటుంబంలో కీలక సభ్యులైన మీ అందరి పట్ల అభిమానాన్ని, గౌరవాన్ని, ప్రేమను, మరి ముఖ్యంగా నిజాయితీని చాటే విషయంలో ఇంతకుముందు ఉన్న ఏ ప్రభుత్వంతో పోల్చిన కూడా మన ప్రభుత్వం అంతకన్నా మిన్నగా మీ అందరి పట్ల సానుకూలంగా ఉందని ఈ సందర్భంగా సగర్వంగా, సవినయంగా తెలియజేస్తున్నాను.
ఉద్యోగులకు సంబంధించి ఎంత మిన్నగా మనందరి ప్రభుత్వం ప్రవర్తిస్తోందో చెప్పడానికి కొన్ని విషయాలు ప్రస్తావిస్తాను.
2019లో మనం అధికారంలోకి వచ్చాం. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పరిస్థితులు మీ అందరికీ తెలిసిందే.
ప్రభుత్వ ఉద్యోగ వ్యవస్థ మీద ఉన్న ఒత్తిడిని తగ్గిస్తూ సేవలను గ్రామ స్థాయిలోనే అందుబాటులోకి తీసుకువస్తూ..అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు నెలల్లోనే ప్రభుత్వ ఉద్యోగాల విషయంలో ఎంతగా కమిట్‌మెంట్ చూపించామంటే..ఏకంగా 1.30 లక్షల ప్రభుత్వ శాశ్వత ఉద్యోగాలను ఈ రోజు ప్రతి గ్రామంలోనూ, ప్రతి మున్సిపాలిటీ వార్డులోనూ రిక్రూట్ చేసింది మీ అందరికీ తెలుసు.
ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం అసాధ్యమని చెప్పారు. వారి వల్ల ఎన్నో సమస్యలు వస్తాయని, వారిని వదిలేయమని ఎంతో మంది%శ్రీ%ప్పారు. ఆర్టీసీ ఉద్యోగులపై మమకారంతో ఎక్కడా తప్పు చేయలేదు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం మీరందరూ చూశారు. నిజాయితీతో, కమిట్‌మెంట్‌తో అడుగులు వేశాం.
పదవీ విరమణ వయసు 60 ఏళ్ల నుంచి 62 ఏళ్లకు పెంచిన ప్రభుత్వం మనదే అని చెప్పడానికి సంతోషపడుతున్నాను.
గత ప్రభుత్వహయాంలో అతి తక్కువ జీతాలకు పని చేస్తున్న ఉద్యోగులను కేవలం ఎన్నికల ఆరు నెలల ముందు వరకు కనీసం ఒక్క రూపాయి కూడా జీతం పెరగని ఈ వర్గాలకు, దయనీయస్థితిలో ఉన్న ఉద్యోగులకు జీతాలు పెంచాం.
గత ప్రభుత్వం నాలుగున్నర ఏళ్ల వరకు జీతాలు పెంచలేదు. ఓట్ల కోసం ఆరు నెలల ముందు దుర్బుద్ధితో జీతాలు పెంచారు.
మన ం అధికారంలోకి వచ్చిన వెంటనే పెంచిన ఆ జీతాలను మరింతగా పెంచి ఇస్తున్నాం. అంగన్‌వాడీలు, ఆశావర్కర్లు, వీఏవోలు, మెప్మా రిసోర్స్‌పర్సన్, శానిటేషన్ వర్కర్లు, గిరిజన కమ్యూనిటీ వర్కర్లు, హోం గార్డులు, మధ్యాహ్నం భోజనం వండే ఆయాలు, ఇలా అందరి జీతాలు మనమే మనసు పెట్టి పెంచి ఇస్తున్నాం.
గత ప్రభుత్వ హయాంలో 1100 కోట్లు ఉండే జీతాలు మన హయాంలో రూ.3300 కోట్లకు పెరిగింది. చిరునవ్వుతోనే అందరికీ మంచి చేస్తున్నాం.
కోవిడ్ సమయంలో రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన ఎస్‌వోఆర్‌లు తగ్గినా కూడా, కోవిడ్ ఖర్చులు భారీగా పెరిగినా కూడా రాష్ట్రంలోని నిరుపేదలను బతికించేందుకు, రెక్కాడితే గానీ డొక్కాడని మన రాష్ట్ర ప్రజలను ఎంతగా డీబీటీ ద్వారా ఆదుకున్నామో మీకు తెలుసు. దేశానికే ఆదర్శంగా నిలబడేలా ఉద్యోగస్తుల మీద ప్రజలకు గౌరవం పెరిగేలా లంచాలకు, వివక్షకు తావు లేకుండా డీబీటీ ద్వారా సంక్షేమ ఫలాలు అందించాం.
ఇవన్నీ కూడా నా స్థాయిలో జరిగినా కూడా ఈ రోజు ప్రజలు సంతోషంగా ఉన్నారు. ప్రతి పేదవాడి ముఖంలో చిరునవ్వుతో ఉన్నారంటే దానికి కారణం మీరే.
మానవ చరిత్రలో ఊహించని గడ్డు కాలం వస్తే..అందరం కూడా సమష్టిగా ఎదుర్కొన్నాం. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా ప్రజలను ఒదిలేయలేదు. ఉద్యోగుల పట్ల మానవత్వం సడలలేదు.
గత ప్రభుత్వం పట్టించుకోకుండా వదిలేసిన ఆర్టీసీ కారుణ్య నియామకాలు, 10 వేల కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేశాం. ఏపీ వైద్య విధాన పరిషత్‌లో ఉన్న 14,615 మందిని సొసైటీ పరిధిలో నుంచి ప్రభుత్వంలోకి తీసుకున్నాం. జిల్లా కేంద్రాలన్నింటిలో కూడా 16 శాతం హెచ్‌ఆర్ ఇచ్చే విషయం, నష్టాల్లో ఉన్న ఆర్టీసీని బతికించడం, కార్మికులకు తోడుగా నిలిచాం.
అక్షరాల 55 వేల మంది ఆర్టీసీ కార్మికులను రెగ్యులర్ చేశాం. 1998%--%2008 నాటి డీఎస్సీ అభ్యర్థులను కూడా న్యాయం చేస్తూ ఉద్యోగాలు ఇచ్చాం. భాషాపండితులను స్కూల్ అసిస్టెంట్లుగా ప్రమోషన్, ఎంఈవోల నియామకాలు, ఎంపీడీవోలకు పదోన్నతులు ఇచ్చాం.
గత ప్రభుత్వం మాదిరిగా మన ప్రభుత్వం ఎవరికి కూడా అన్యాయం చేయలేదు. ప్రతి సమస్యను పరిష్కరించాలి. ఉద్యోగుల ముఖాల్లో చిరునవ్వులు చూడాలనే తపన, తాపత్రయంతో చిత్తశుద్ధితో వారిసమస్యలను పరిష్కరిస్తూ ఉద్యోగులకు తోడుగా నిలబడ్డాను.
కాంట్రాక్ట్ ఉద్యోగులకు మినిమమ్ టైమ్ స్కేల్ ఇచ్చింది మనందరి ప్రభుత్వమే అని గర్వంగా చెబుతున్నాను. కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేసే విషయంలోనూ, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను అప్కాస్ కిందకు తీసుకువచ్చి, దళారులు లేకుండా ఆ ఉద్యోగులందరికీ నెల మొదటి వారంలోనే జీతాలు ఇస్తున్నాం.
ఇలా కుదిరినంతగా ప్రతి ఒక్కరికీ అండగా నిలబడ్డానని చెప్పడానికి గర్వపడుతున్నాను.
ప్రభుత్వ ఉద్యోగుల మీద, ప్రభుత్వ ఉద్యోగాల మీద మమకారం, ప్రేమ ఉన్న ప్రభుత్వం కాబట్టే ప్రభుత్వ ఉద్యోగుల వ్యవస్థలను విస్తరించాను.
మీ అందరిని చిన్న ప్రశ్న అడుగుతున్నాను. పని ఒత్తిడికి సంబంధించి, పనులు అయ్యే విషయాలకు సంబంధించి చిన్న ప్రశ్న అడుగుతున్నాను. మీరే చూడండి. గతంలో ప్రతి గ్రామంలో ఎంత మంది ప్రభుత్వ ఉద్యోగులు ఉండేవారు. ఎన్ని ప్రభుత్వ కార్యాలయాలు గతంలో ఉండేవి. మరి ఇప్పుడు ఎంత మంది ప్రతి గ్రామంలో ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారు. ఎన్ని కార్యాలయాలు గ్రామ స్థాయిలో ఉన్నాయి.
గ్రామ వార్డు సచివాలయాలు, ఆర్‌బీకేలు, విలేజ్ క్లీనిక్స్, కడుతున్న డిజిటల్ లైబ్రరీలు, నిర్వీర్యమై మూత పడే పరిస్థితుల నుంచి నాడు-నేడుతో కార్పొరేట్ స్కూళ్లతో పోటీగా గ్రామ స్థాయిలోనే ప్రభుత్వ బడులు. ఈ వ్యవస్థలు అన్నీ కూడా ప్రభుత్వ ఉద్యోగుల వ్యవస్థలే. ఇవన్నీ కూడా విస్తరించింది ఈ నాలుగేళ్ల కాలంలోనే. ఇవన్నీ బాగుంటేనే ప్రజలు బాగుంటారు. ఇవన్నీ బాగుంటేనే ఉద్యోగస్తులు కూడా బాగుంటారు.
ఇవేవి బాగలేకపోతే ఆ తరువాత ప్రజలు గవర్నమెంట్ బడికి రారు. టీచర్లు నిర్వీర్యం అవుతాయి. చంద్రబాబు లాంటి వ్యక్తులు ఈ బడులను తీసేస్తారు. గవర్నమెంట్ ఆసుపత్రులు నిర్వీర్యం అవుతాయి. పేషేంట్లు రావడం మానేస్తారు. దీంతో డాక్టర్లు, నర్సులను పీకేస్తారు.
ఆర్టీసీని బాగా నడపలేకపోతే ప్రజలు రావడం లేదు కదా, ప్రైవేట్ బస్సులు ఎక్కుతున్నారని ఆర్టీసీని కూడా మూసేస్తారు. ఇవన్నీ బాగుంటేనే ప్రజలు, ఉద్యోగులు ఇద్దరూ కూడా బాగుంటారు.
13 జిల్లాలు 26 జిల్లాలు కావడంతో విస్తరించిన ఉద్యోగుల వ్యవస్థ ఎంత భారీగా ఉందో చూడండి. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వ యంత్రాంగం ఎలా విస్తరించిందో మీ అందరికీ కూడా తెలుసు.
గతంలో పెద్ద జిల్లాకు ఒక చిన్న కలెక్టర్ ఉండేవారు. ఈ రోజు అదే జిల్లాకు ఇద్దరు కలెక్టర్లు ఉన్నారు. ఇద్దరు ఎస్పీలు, సబ్ కలెక్టర్లు, గ్రామ వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది ఉన్నారు. ఈ స్థాయిలో ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు సేవలందిస్తున్నారు. ఉత్సాహంగా అడుగులు వేస్తున్న పరిస్థితిగతంలో ఎప్పుడూ జరగలేదు.
అనేక సంవత్సరాలుగా పరిష్కారం చూపకుండా, ఇవాళ నేను ప్రస్తావించే ఈ అంశం కూడా..అనేక సంవత్సరాలుగా పరిష్కారం చూపకుండా గత ప్రభుత్వాలు గాలికి వదిలేశారు. అప్పటికప్పుడు మాటలు చెప్పి తరువాత వదిలేశారు.
గాలికి వదిలేసిన సీపీఎస్ సమస్యను పరిష్కరించేందుకు ఎంతో మనసు పెట్టి, ఎంతో నిజాయితీగా అడుగులు ముందుకు వేశాం. పరిష్కారం చూపాలనే చిత్తశుద్ధితో అనేక సమావేశాలు, అనేక ఆలోచనలు చేశాం. ఎంతో అధ్యాయనం తరువాత మొట్ట మొదటిసారిగా ఒక పరిష్కారం చూపాలని ఆలోచన చేశాం.
చివరికి విదేశాల్లో అమలవుతున్న వివిధ పెన్షన్ స్కీమ్‌లను కూడా ఆ్యధ్యాయనం చేసిన తరువాత చివరకు దేశంలోని అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా అమలు చేయగలిగిన ఎంప్లాయి ఫ్రెండ్లీ గ్యారంటీ పెన్షన్ స్కీమ్‌ను తీసుకునిరావడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.
ఈ రోజు ప్రభుత్వం మీద అసాధ్యమైన బరువు పడకుండా, ప్రభుత్వాలు భారం ఎక్కువై భవిష్యత్‌లో చేతులు ఎత్తేసే పరిస్థితి రాకుండా, అదే సమయంలో ఉద్యోగులు రిటైర్డ్‌మెంట్ అయినతరువాత చిరునవ్వుతో బతికేలా, వారికి న్యాయం జరిగేలా ఏకంగా చట్టాన్ని ఆర్డినెన్స్‌కు కూడా పంపించాం. జీపీఎస్ స్కీమ్‌ను తీసుకువచ్చాం. ఆలోచన చేయండి.
మాట తప్పే ఉద్దేశమే ఉంటే..మొత్తంగా ఇది అమలు చేయలేమని చెప్పి ఊరుకునేవాళ్లం. కానీ మంచి చేయాలి, ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలనే తపన, తాపత్రయంతో బహుశ ఈ విషయంలో నేను గడిపినంత సమయం చాలా తక్కువ విషయాల్లో టైం ఇచ్చాను. అంత ఎక్కువగా మీకు మంచి జరగాలని అడుగులు వేశాను. ఒక మంచి సొల్యూషన్ ఇవ్వగలిగాను.
ఈ రోజు ఒక్కటైతే చెప్పగలను..ఈ పెన్షన్ స్కీమ్ రాబోయే రోజుల్లో దేశమే మన రాష్ట్రానికి వచ్చి కాపీ కొట్టి అమలు చేస్తుందని చెబుతున్నాను. ఉద్యోగస్తులు రిటైర్డు అయిన తరువాత వారికి మంచి జరగాలని తీసుకువచ్చిన స్కీమ్.
అదే సమయంలో ప్రభుత్వాల మీద మరి ఎక్కువ భారమై ఆ ప్రభుత్వాలు చేతులెత్తేసే పరిస్థితి రాకుండా మంచి స్కీమ్. ఈ స్కీమ్ దేశానికే ఆదర్శమవుతుంది.
స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి 2019 నాటి వరకు రాష్ట్రంలో 3.97 లక్షల మంది, 2019 నుంచి మనం అధికారంలోకి వచ్చిన నాలుగేళ్లలోనే ఏకంగా 2,06,630 మందిని ఉద్యోగాల నియామకాల ద్వారా శాశ్వత ఉద్యోగులను నియమించాం. మన ప్రభుత్వంలో ఈ రోజు మరో రెండు లక్షల ఉద్యోగాలు ఇచ్చాం.
గ్రామ స్థాయిలోనే సేవలందించేందుకు అక్షరాల 1.35 లక్షల మంది మన పిల్లలు కనిపిస్తారు. 53,126 మందిని మన హెల్త్ సెక్టార్‌లో నియమించాం.
నష్టాల ఊబిలో నుంచి ఆర్టీసీని, తద్వారా అక్కడ పనిచేస్తున్న ఉద్యోగులను కాపాడే కార్యక్రమంలో భాగంగా మరో 53 వేల మందిని రెగ్యులరైజ్ చేశాం.
గత ప్రభుత్వంలో విసికిపోయిన కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేశాం. కేబినెట్లో అనుకున్నాం. 2014 జూన్‌కు ముందు ఐదేళ్లు ఇస్తే సరిపోతుంది అనుకున్నాం. కానీ జిల్లాల్లో తిరగడం మొదలుపెట్టగానే మీరు వచ్చి అన్నా..మాకు ఇబ్బందులు ఉన్నాయి. 2014 వరకు తీసుకోండి మేమంతా బాగుపడుతామని కాంట్రాక్ట్ ఉద్యోగులు ప్రతి జిల్లాలోనూ అడిగారు. అప్పుడు ఆలోచన చేస్తానని మాటిచ్చాను. అధికారంలోకి వచ్చిన తరువాత ఆలోచన చేసి ఇంతగా తాపత్రయపడి మళ్లీ క్యాబినెట్‌లో పెట్టి అందరికీ న్యాయం చేశాను. ఇవన్నీ కూడా మనసు పెట్టి, మీకు కూడా మంచి జరగాలని, మీ ముఖంలో చిరునవ్వులు చూడాలని తపన, తాపత్రయంతో అడుగులు ముందుకు వేశాను.
మెటర్నిటి అడాప్షన్ బెనిఫిట్స్ కూడా విస్తరించాను. అబ్కాస్ ఏర్పాటు ద్వారా అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు మేలు చేశాం. 1వ తారీఖున వారికి జీతాలు ఇస్తున్నాం. లక్ష మంది చిరునవ్వులకు మంచి చేస్తున్నాను.
ఎన్జీవోలు, ప్రభుత్వ ఉద్యోగులందరూ కూడా నిశ్చితంగా ఉద్యోగాలు చేసుకునేందుకు కావాల్సిన వాతావరణం కల్పించడంలో గతంలో ఎప్పుడూ జరగని విధంగా మన స్ఫూర్తిగా అడుగులు ముందుకు వేస్తున్నాను.
ప్రభుత్వ ఉద్యోగాల్లో రిక్రూట్‌మెంట్‌లో కొత్త రికార్డు నెలకొల్పింది మనందరి ప్రభుత్వం అయితే గత పాలకులు సహకార రంగాన్ని మూసివేశారు. ఇవ్వాల్సిన బెనిఫిట్స్ ఇవ్వకుండా ఉద్యోగులను ఇంటికి పంపించారు. గత ప్రభుత్వానికి అడ్డగోలు రికార్డు, మన ప్రభుత్వానికి, గత ప్రభుత్వానికి తేడా గమనించండి.
చంద్రబాబు సొంతంగా రాసిన మనసులో మాట పుస్తకాన్ని గమనించండి. ఇదే పెద్ద మనిషి ఉద్యోగుల గురించి ఏం రాశారో తెలుసా? చంద్రబాబు అన్న మాటలు ..రాష్ట్రంలోని ఉద్యోగుల గురించి ఒక్కమాటలో చెప్పాలంటే 1.09,006 మంది ఉద్యోగులు అదనంగా ఉన్నారని 40.67 శాతం అదనంగా ఉన్నారని అప్పట్లో చంద్రబాబు తేల్చారు. ప్రస్తుత శాశ్వత ఉద్యోగాల కాలపరిమితులకు ప్రత్యామ్నాయాలు పరిశీలించాలని రాసుకున్నారు.
సాంఘీక సంక్షేమ ఉద్యోగులను నియమించడం చంద్రబాబు మానేశారు. ప్రభుత్వ ఉద్యోగాలు కాంట్రాక్ట్ పద్ధతిలో నియమించుకోవాలని రాశారు. ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయకుండా స్తంభింపజేయాలని చంద్రబాబు తన మనసులో మాట పుస్తకంలో రాసుకున్నారు.
ఉద్యోగుల మీద చంద్రబాబు రాసుకున్న పుస్తకంలో ఏమన్నారంటే..అవినీతి గురించి ప్రజల అభిప్రాయాన్ని సేకరించినప్పుడు ఏపీ విద్యుత్ సంస్థ ఉద్యోగుల్లో 66 శాతం, పౌరసరఫరాల సంస్థల్లో 65 శాతం, రెవెన్యూలో 64, పోలీసు శాఖలో 62 శాతం, స్థానిక సంస్థల్లో 60 శాతం అవినీతిపరులని చంద్రబాబు తన పుస్తకంలో రాసుకున్నారు. ఇదే ప్రజాభిప్రాయం అంటూ తన బుక్‌లో ప్రస్తావించారు. ఆశ్చర్యమనిపించింది. చంద్రబాబు ఎవరిని అడిగారు. ఏ మనిషిని అడిగారని ఆశ్చర్యమనిపించింది.
ఏసీబీ రైడ్‌లో పట్టుబడితే ఆయన అవినీతిపరుడు అని లెక్కలు కడితే బాగుంటుంది. చంద్రబాబు తనంతట తానే లెక్కలు కట్టి అవినీతిపరులు అని ప్రస్తావించడం ఎంతవరకు కరెక్ట్. ఇలాంటి మనిషి మీకు మంచి చేయగలడా? ఇలాంటి వ్యక్తి కాబట్టే 2014 నుంచి 2019 వరకు ఉద్దేశపూర్వకంగాతానే శాశ్వత ఉద్యోగాలను తగ్గించారు.
ప్రభుత్వ వ్యవస్థలను నిర్వీర్యం చేశారు. ఆయన హయాంలో ఆర్టీసీ, గవర్నమెంట్ ఆసుపత్రులు, స్కూళ్ల పరిస్థితి ఏంటో ఆలోచన చేయండి.
గ్రామ స్థాయిలో పాలనకు జన్మభూమి కమిటీలను ఏర్పాటు చేశారు. లంచాలు తీసుకుని జన్మభూమి కమిటీలతో సంక్షేమ పథకాలు అందించారు.
పబ్లిక్ సెక్టార్‌లో 1999 నుంచి 2004 వరకు 54 ప్రభుత్వ రంగ సంస్థలను ఈ పెద్దమనిషి మూసివేయించారు.ఏకంగా రాష్ట్ర సచివాలయంలో ఇంప్లిమేటేషన్ సెక్రటేరెట్ అనే సంస్థను ఏర్పాటు చేసి ప్రభుత్వ సంస్థలను మూసివేయించే కార్యక్రమం చేపట్టారు. రాష్ట్రంలోని సహకార సంస్థలను పప్పు బెల్లాలకు తన వారికి అమ్ముకున్నారు.
ఉద్యోగులను చంద్రబాబు నడిరోడ్డుపై పడేసిన చరిత్ర ఆయనదే. ఆల్విన్, నిజాం షుగర్స్, చిత్తూరు డెయిరీ, ప్రకాశం డెయిరీ, ఏపీ పేపర్‌మిల్స్, ఇలా 54 ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మేశారు.
చంద్రబాబు ఈ రోజు ప్రభుత్వ ఉద్యోగుల గురించి ముసలికన్నీరు కార్చుతున్నారు. ఆలోచన చేయండి. మనందరి ఉద్యోగుల అనుకూల ప్రభుత్వంపై ఎవరి ప్రలోభాలకు గురి కావద్దని మీ అందరిని కోరుతున్నాను.
చంద్రబాబు, ఈనాడు రామోజీ, ఆంధ్రజ్యోతి రాధాకృష్ణ, దత్తపుత్రుడు వీరందరికీ కూడా ఉన్నదంతా ఒక్కటే..కేవలం నా మీద కడుపు మంట మాత్రమే. వీరికి రాష్ట్రంపై ప్రేమ లేదు. వీరు చేసే రాజకీయ విమర్శలు, వేసే నిందలను పట్టించుకోవద్దు. కట్టుకథలను, రెచ్చగొట్టే మాటలను నమ్మవద్దని మీ అందరిని సవినయంగా కోరుతున్నాను.
పోలీసుల మీద, ప్రభుత్వ ఉద్యోగులపై పగబట్టి భౌతిక దాడులకు పాల్పడుతున్నారు. మొన్ననే చూశాం. పుంగనూరు, అంగళ్లలో పోలీసులపై దాడులు చేయించారు. ఒక పోలీసు కన్ను పోగొట్టారు. ఇది ధర్మమేనా, మీకు పర్మిషన్ రూట్లో వెళ్లండి అంటే పోలీసులపై దాడులు చేస్తారా? 47 మంది పోలీసులపై దాడి చేశారు. శవ రాజకీయాలకు వెనుకాడని పరిస్థితిని గమనించండి.
ఉద్యోగుల ప్రయోజనాలకు, వారికి మంచి చేసే విషయంలో ఎక్కడా కూడా వెనక్కి తగ్గమని మరొక్కసారి మీ అందరికి తెలియజేస్తూ..
రెండు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయి.. అందులో ఒక్క డీఏ ఇస్తే బాగుంటుందని బండి శ్రీనివాస్ అడిగారు. ఇందులో జులై 2022 డీఏను ఈ రోజు దసరా పండుగ నాడు మీ అందరికీ ఇస్తానని హామీ ఇస్తున్నాను.
మెడికల్, హెల్త్ డిపార్టుమెంట్‌లో ఉన్న మహిళా ఉద్యోగులకు మిగతా డిపార్టుమెంట్ల మాదిరిగానే 5 రోజుల అడిషనల్ క్యాజువల్ లీవ్‌ను కూడా మంజూరు చేస్తున్నాను. అన్ని రకాలుగా ఈ ప్రభుత్వం మీది, మీకు తోడుగా ఉంటున్న ప్రభుత్వం ఇది. మీరు అనుకున్న స్థాయిలో కొద్దో గొప్పో నేను చేయలేకపోవచ్చు కానీ మనసునిండా ప్రేమ మాత్రం ఎక్కువగానే ఉందని మరచిపోవద్దు. ఈ ప్రభుత్వం మీది..కచ్చితంగా మీకు మంచి చేసే విషయంలో నాలుగు అడుగులు ఎప్పటికీ వేయడానికి ముందుంటానని మరొక్కసారి తెలియజేస్తూ..మీ అందరికీ మంచి జరగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ..దేవుడి చల్లని దీవెనలు, మీ ఆశీస్సులు ఈ రాష్ట్ర ప్రభుత్వంపై ఎల్లప్పుడు ఉండాలని మనసారా కోరుకుంటూ సీఎం వైయస్ జగన్ తన ప్రసంగాన్ని ముగించారు.

# అర్జీదారుల్లో సంతృప్తి స్థాయి పెంచాలి

**అనంతపురం : ఆగస్టు 21:**

జగనన్నకు చెబుదాం గ్రీవెన్స్ పరిష్కారానికి అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని, అర్జీదారుల్లో సంతృప్తి స్థాయి పెంచేలా నాణ్యత కలిగిన పరిష్కారం చూపించాలని జిల్లా కలెక్టర్ యం.గౌతమి ఆదేశించారు. అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొని జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు.జిల్లా కలెక్టర్ తోపాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఆనంద్, నీలమయ్య, డిఆర్డిఏ పిడి నరసింహారెడ్డి, మెప్మా పిడి వేణుగోపాల్ రెడ్డి, వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి 408 అర్జీలను స్వీకరించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్ గడువులోపు పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జగనన్నకు చెబుదాం గ్రీవెన్స్ పరిష్కరించే ముందు అర్జీదారునికి ఫోన్ చేసి మాట్లాడాలని, సంతృప్తికర పరిష్కారం చూపిస్తున్నామని తెలియజేయాలన్నారు. ఇప్పటివరకు పరిష్కరించిన జగనన్నకు చెబుదాం పిటిషన్లలో హౌసింగ్ శాఖ, ఏపీఎస్పీడీసీఎల్, తదితర శాఖలకు సంబంధించి సంతృప్తి చెందని కేసులు ఎక్కువగా ఉన్నాయని, సంతృప్తి స్థాయి మరింత పెరిగేలా నాణ్యమైన పరిష్కారం చూపించడం అత్యంత కీలకమన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమంలో జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా పాల్గొనాలన్నారు. గ్రీవెన్స్ పరిష్కారంలో జిల్లాస్థాయి అధికారుల ప్రమేయం ఉండడం ద్వారా కేసులు తగ్గుతాయని, అర్జీలకు నాణ్యమైన పరిష్కారం లభిస్తుందన్నారు. ఇందుకోసం జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. క్షేత్రస్థాయిలో గ్రీవెన్స్ పరిష్కారం పై అధికారులు శ్రద్ధ పెట్టాలన్నారు. ఈరోజు గ్రీవెన్స్ కు వచ్చిన అర్జీల్లో వజ్రకరూరు మండలానికి సంబంధించిన రెవెన్యూ అంశాలు ఎక్కువగా ఉన్నాయని, ఏవైనా సివిల్ సమస్యలు ఉంటే మండల స్థాయి కమిటీలకు పంపించాలని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. జగనన్నకు చెబుదాం పిటిషన్ లకు సంబంధించి పరిష్కారమైన గ్రీవెన్స్ లో ఈ కేవైసీ అప్డేట్ ప్రక్రియ పెండింగ్ ఉందని, వచ్చే సోమవారంలోగా ఈ కేవైసీ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

## ప్రజల్లో వ్యతిరేకత పెరగడంతో సీఎం జగన్‌లో ఫ్రస్టేషన్

### తెలుగుదేశం అధినేత చంద్రబాబు

**అమరావతి : ఆగస్టు 21:**

సొంత వైఫల్యాలతో ప్రజల్లో సీఎం జగన్ వ్యతిరేకత మూటగట్టుకున్నారని తెలుగుదేశం అధినేత చంద్రబాబు ధ్వజమెత్తారు. ప్రజల్లో వ్యతిరేకత పెరగడంతో జగన్‌లో ఫ్రస్టేషన్ పెరిగిందన్నారు.ఆ మానసిక ఆందోళనతో 60 ఏళ్లుగా తెలుగు ప్రజలకు సేవ చేస్తున్న మార్గదర్శిని వేధించేందుకు లక్ష్యంగా చేసుకున్నారని విమర్శించారు. పలు సంస్థలను నిర్వీర్యం చేసే సైకో చర్యలకు పాల్పడిన జగన్ రెడ్డి.. ఇప్పుడు ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభమైన మీడియాను కూల్చాలని కుట్ర పన్నుతున్నారంటూ మండిపడ్డారు. ఈ మేరకు చంద్రబాబు ట్వీట్ చేశారు.వైకాపా మోసాలు, నీచాలు ఎండగడుతున్న 'ఈనాడు'ని ఓ నియంతలా జగన్ వేధించి భయపెట్టాలని చూస్తున్నారని దుయ్యబట్టారు. తనకు భజన చేసే మీడియాకు మాత్రం అమిత ప్రాధాన్యం ఇస్తున్నారని విమర్శించారు. జర్నలిజం, సాహిత్యం, విద్యలో రామోజీరావు చేసిన సేవలకు భారతదేశ రెండో అత్యున్నత పురస్కారం పద్మవిభూషణ్ లభించిందని గుర్తుచేశారు. అంతటి మహావ్యక్తి లక్ష్యంగా వైకాపా కుట్రపూరిత చేస్తున్న దాడుల్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చంద్రబాబు ప్రకటించారు. జగన్ చేసిన దుష్ట ప్రయత్నాలన్నీ విఫలం కావడంతో ఇక ముఖం చాటేశారని ఎద్దేవా చేశారు. చెడు ఎప్పుడూ ఓడిపోతుందని, మంచిదే అంతిమ విజయమన్నారు. తెలుగు ప్రజలంతా రామోజీరావుతోనే ఉన్నారని గుర్తుంచుకోవాలని చంద్రబాబు స్పష్టంచేశారు.

# సిట్టింగ్‌లందరికీ సీట్లు-ఏడుచోట్ల మాత్రమే మార్పులు

## ఎమ్మెల్యేలందరికీ మరోమారు ఛాన్స్



**హైదరాబాద్,ఆగస్ట్21:**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఆసిఫాబాద్,బోథ్, ఖానాపూర్‌లో అభ్యర్థులను కెసిఆర్ మార్చారు. సిర్పూర్ - కోనేరు కొనప్ప, ꠰÷న్నూరు - బాల్క సుమన్, ꠰÷ల్లంపల్లి - దుర్గం చిన్నయ్య, మంచిర్యాల- దివాకర్ రావు, ఆదిలాబాద్ -జోగు రామన్న, బో÷రిళిథ్ - అనిల్ జాదవ్
నిర్మల్-ఆలోల్ల ఇంద్రకరణ్ రెడ్డి,ముథోల్ -గడ్డెన్నగారి విఠల్ రెడ్డి, ఆసిఫాబాద్- కోవా లక్ష్మి, ఖానాపూర్- జాన్సన్ నాయక్‌లపేర్లు ప్రకటించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా అభ్యర్థుల జాబితా ఇలా ఉంది. వేములవాడలో చెన్నమనేని రమేశ్‌ను మార్చారు. కోరుట్లలో ప్రస్తుత ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు బదులు ఆయన కోరకి మేరకు ఆయన కొడుకు డాక్టర్ సంజయ్ కుమార్‌కు టిక్కెట్ ఇచ్చారు. జగిత్యాలలో ప్రస్తుత ఎమ్మెల్యే ఎం సంజయ్ కుమార్,ధర్మపురి-కొప్పుల ఈశ్వర్, మంథని -పుట్ట మధు,పెద్దపల్లి-దాసరి మనోహర్ రెడ్డి, కరీంనగర్ - గంగుల కమలాకర్, సిరిసిల్ల -కేటీఆర్, చొప్పదండి-సుంకే రవిశంకర్, వేములవాడ- చల్మెడ లక్ష్మీ నరసింహారావు మానకొండూరు - రసమయి బాలకిషన్,హుస్నాబాద్ - వొడితెల సతీష్ కుమార్,హుజురాబాద్- పాడి కౌశిక్ రెడ్డి, ÷ూమగుండం - కొరుకంటి చందర్ పోటీచేస్తారు. ఉమ్మడి మెదక్ జిల్లా అభ్యర్థుల్లో కూడా మార్పు జరిగింది. దుబ్బాక నుంచి ప్రస్తుత మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డిని అభ్యర్థిగా ప్రకటించారు. ఉమ్మడి మెదక్ జిల్లా అభ్యర్థుల జాబితా ఇలా ఉంది. సిద్దిపేట - తన్నీరు హరీష్ రావు, నారాయణఖేడ్ - ఎం.భూపాల్ రెడ్డి, ఆందోల్ - చంటి క్రాంతి కిరణ్, నర్సాపూర్ - పెండింగ్‌లో పెట్టారు. సంగారెడ్డి- చింత ప్రభాకర్, పఠాన్ చెరు - గూడెం మహిపాల్ రెడ్డి, గజ్వేల్ - కేసీఆర్ పోటీ చేస్తారు. ఉమ్మడి హైదరాబాద్ జిల్లా అభ్యర్థులకు మ్లలీ టిక్కెట్ ఇచ్చారు. ఉప్ప సీటును మాత్రం బేతి సుభాష్ రెడ్డి బదులు మరొకరికి కేటాయించారు. ముషీరాబాద్ - ముఠా గోపాల్, ఖైరతాబాద్ - దానం నాగేందర్, జూబ్లీహిల్స్ - మాగంటి గోపీనాథ్, సనత్ నగర్ - తలసాని
శ్రీనివాస్ యాదవ్, సికింద్రాబాద్ - టి పద్మారావు, సికింద్రాబాద్ కంటోన్మెంట్- లాస్య నందితలు పోటీ చేస్తారు. ఉమ్మడి నల్గొండ జిల్లా అభ్యర్థుల జాబితా ఇలావుంది.దేవరకొండ - రమావత్ రవీంద్ర కుమార్, నాగార్జునసాగర్ - భగత్ కుమార్, మిర్యలగూడ - నల్లమోతు భాస్కర్ రావు, హుజూర్ నగర్ - శానంపుడి సైదిరెడ్డి, సూర్యాపేట - జి జగదీష్ రెడ్డి,నల్గొండ - కంచర్ల భూపాల్ రెడ్డి,భువనగిరి - పైలా శేఖర్ రెడ్డి,నకిరేకల్ - చిరుమర్తి లింగయ్య,తుంగతుర్తి - గాదరి కిషోర్, ఆలేరు - గొంగడి సునీత, మునుగోడు - కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిలు పోటీ చేస్తారు. ఉమ్మడి వరంగల్ జిల్లా అభ్యర్థులు పేర్లు ఇలా ఉన్నాయి. స్టేషన్ ఘనపూర్ - కడియం శ్రీహరి,పాలకుర్తి - ఎర్రబెల్లి దయాకర్ రావు, డోర్నకల్ - రెడ్య నాయక్, మహబూబాబాద్ - శంకర్ నాయక్, నర్సంపేట - పెద్ది సుదర్శన్ రెడ్డి పరకాల - చల్లా ధర్మారెడ్డి, వరంగల్ పశ్చిమ - దాస్యం వినయ్ భాస్కర్, వరంగల్ ఈస్ట్ - నరేందర్, వర్ధన్నపేట - ఆరూరి రమేష్, భూపాల్ పల్లీ - గండ్ర వెంకటరమణారెడ్డి,ములుగు - నాగమణిలను ప్రకటించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా అభ్యర్థుల జాబితా ఇలా ఉంది. పినపాక - రేగ కాంతారావు,ఇల్లందు - బానోత్ హరిప్రియ, ఖమ్మం - పువ్వాడ అజయ్ కుమార్, పాలేరు- కందాల ఉపేందర్ రెడ్డి, మధిర -లింగాల కనకరాజు, వైరా- బానోత్ మదన్‌లాల్, కొత్తగూడెం- వనమా వెంకటేశ్వరరావు, సత్తుపల్లి - సండ్ర వెంకటవీరయ్య, అశ్వారావుపేట - మెచ్చా నాగేశ్వర రావు, భద్రాచలం - తెల్లాం వెంకట్రావులను ప్రకటించారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అభ్యర్థుల్లో పేర్లు ఇలావున్నాయి. కొడంగల్ - పట్నం నరేందర్, నారాయణ్ పేట్ - ఎస్ రాజేందర్ రెడ్డి, మహబూబ్ నగర్ - వి శ్రీనివాస్ గౌడ్, జడ్చర్ల - సి లక్ష్మారెడ్డి, దేవరకద్ర - ఆల్ల వెంకటేశ్వర రెడ్డి,మక్తల్ - చిట్టెం రామ్మోహన్ రెడ్డి, వనపర్తి - సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, గద్వాల్ - బండ్ల కృష్ణమోహన్, లలంపూర్- అబ్రహం, నాగర్ కర్నూల్ - మర్రి జనార్దన్ రెడ్డి, అచ్చంపేట- గువ్వల బాలరాజు, కల్వకుర్తి- జైపాల్ యాదవ్, షాద్‌నగర్- అంజయ్య యాదవ్ కొల్లాపూర్ - బీరం హర్షవర్ధన్ ఉన్నారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా అభ్యర్థుల పేర్లు ఇలా ఉన్నాయి. ఆర్మూర్ -ఆశన్న గారి జీవన్ రెడ్డి, బోధన్ - షకీల్ అహ్మద్, జుక్కల్ - హనుమంత్ షిండే, బాన్సువాడ - పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఎల్లారెడ్డి - జాజుల సురేందర్, కామారెడ్డి- కేసీఆర్ నిజామాబాద్ అర్బన్ - గణెళిష్ గుప్త బిగాల, నిజామాబాద్ రూరల్ - బాజిరెడ్డి గోవర్ధన్., బాల్కొండ - వేముల ప్రశాంత్ రెడ్డి ఉన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్యే అభ్యర్థుల జావితా ఇఆలావుంది. రాజేంద్రనగర్ - ప్రకాశ్ గౌడ్, . కుత్బుల్లాపూర్ - వివేకానంద, శేరిలింగంపల్లి- అరికెపూడి గాంధీ, కూకట్ పల్లి- మాధవరం కృష్ణారావు. షాద్ నగర్ - అంజయ్య యాదవ్, కొడంగల్ - పట్నం నరేందర్ రెడ్డి, మేడ్చల్ - మల్లారెడ్డి, మల్కాజ్ గిరి- మైనంపల్లి హన్మంతరావులకు కేటాయించారు. ఉప్పల్ మినహా మిగతా అన్ని స్థానాల్లో సిట్టింగ్ లకే అవకాశం ఇచ్చచారు.

# తెలంగాణలో బీఆర్ఎస్ నాయకుల స్థిరాస్తి వ్యాపారం

## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**నిర్మల్**

తెలంగాణ రాష్ట్రంలో మంత్రులు,ఎమ్మెల్యేలు బి ఆర్ ఎస్ నాయకులు స్థిరాస్తి వ్యాపారం చేస్తున్నారని కేంద్ర పర్యాటకశాఖ మంత్రికి కిషన్ రెడ్డి అన్నారు.నిర్మల్ పట్టణంలో నూతన మాస్టర్ ప్లాన్ కి వ్యతిరేకంగా గత ఆరు రోజుల నుండి ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న మాజీ ఎమ్మెల్యే, బిజెపి నాయకులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి కి మద్దతుగా సోమవారం నిర్మల్ కు వచ్చి మహేశ్వర్ రెడ్డి కి నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింప చేశారు.ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ చూసినా అక్రమ భూదందాలు నడుస్తున్నాయని, ప్రభుత్వ భూములను సైతం విడిచిపెట్టడం లేదని ఆయన అన్నారు.నిర్మల్ పట్టణంలో ఇండస్ట్రియల్ జోన్ లో ఉన్న భూములను కమర్షియల్,రెసిడెన్షియల్ జోన్ ల పేరుతో




220 జీవోను తీసుకొచ్చి అమాయక ప్రజలను,రైతులను స్థానిక మంత్రి,బిఆర్ఎస్ నాయకులు మోసం చేస్తున్నారని ఆయన అన్నారు. తెలంగాణలో ప్రభుత్వం కేవలం మూడు నెలలే ఉంటుందని ఆ తర్వాత బిజెపి ప్రభుత్వం వస్తుందని ఆయన అన్నారు. ధరణి పోర్టల్ పేరుతో ప్రభుత్వం అక్రమాలు జరుగుతున్నాయని, హైదరాబాద్,వరంగల్ తదితర ప్రాంతాల్లో భూ దందాలు పెద్ద ఎత్తున నడిపిస్తూ వేల కోట్లు దండుకుంటున్నారని ఆయన ఆరోపించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నిజాంల ప్రవర్తిస్తున్నాడని ఇదేమైనా నిజాం రాజ్యమా అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు అల్జాపూర్ శ్రీనివాస్, అయ్యన్న గారి భూమయ్య, రావుల రామనాథ్, రాథోడ్ రమేష్, సుహాసిని రెడ్డి, పల్లె గంగారెడ్డి, రామారావు పటేల్, మెడిసిమ్మరాజు, డాక్టర్ మల్లికార్జున్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# బాల్కొండ నియోజకవర్గంలో ఎమ్మెల్యే ప్రవాస్ అభియాన్ కార్యక్రమం

**బాల్కొండ**

ఎమ్మెల్యే ప్రవాస్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బాల్కొండ నియోజకవర్గానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కర్ణాటక రాష్ట్ర నిప్పని నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీమతి జొల్లె శశికళ మరియు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏలేటి మల్లికార్జున్ రెడ్డి ఈరోజు బాల్కొండ మరియు ముప్కాల్ మండలాలలో పర్యటించడం జరిగింది. నాగులపంచమి సందర్భంగా బాల్కొండ మండల కేంద్రంలోని సలిగంటయ్య దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేశారు. తర్వాత విశ్వహిందూ పరిషత్, ఆర్ఎస్ఎస్ మరియు భజరంగ్ దళ్ కార్యకర్తలతో సమావేశామయ్యారు. అనంతరం మండల కేంద్రంలోని మహాతీ ఆశ్రమంలో పిల్లలను కలిసి వారితో సరదాగా ముచ్చటించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మెండోరా మండలంలోని



శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ ను సందర్శించడం జరిగింది. తర్వాత బాల్కొండ నియోజకవర్గ స్థాయి సోషల్ మీడియా మరియు ఐటీ సెల్ రివ్యూ సమావేశంలో పాల్గొని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ మల్కాన్నగారి మోహన్, జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిధి ర్యాడ రవీందర్, బాల్కొండ మండల అధ్యక్షులు అంబటి నవీన్, మెండోరా మండల అధ్యక్షులు సాయన్న, కత్రాజీ నరేందర్, తోట చిన్నయ్య, ఆరెపల్లి నర్సయ్య, శ్రీకాంత్, రామన్ శివ, రాకేష్ యాదవ్, గంగసాయన్న, భూమేష్, ప్రవీణ్, కన్నా రెడ్డి, శివానంద్ బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు అధికారులతో జిల్లా ఎస్పీ నేర సమీక్షా సమావేశం

**కొత్తగూడెం**

ఈరోజు జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా పోలీసు అధికారులతో ఎస్పీ డా.వినీత్.జి ఐపిఎస్ నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ నేరస్తులకు శిక్ష పడే విధంగా కృషి చేసి భాదితులకు న్యాయం చేకూర్చే విధంగా పోలీసు అధికారులందరూ బాధ్యతగా విధులు నిర్వహించాలని సూచించారు.అనంతరం పెండింగ్లో ఉన్న పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా విజిబుల్ పోలీసింగ్ ద్వారా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు.సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే విధంగా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలని సూచించారు. గంజాయి రవాణా,



మట్కా,బెట్టింగ్ లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.వ్యవస్థీకృత నేరాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ముందస్తుగా వారిపై చర్యలు తీసుకోవాలని సూచించారు.షీ టీమ్స్ ఆవశ్యకత గురించి జిల్లా వ్యాప్తంగా అవగాహనా కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తెలియజేసారు.స్థానికంగా పోలీస్ అధికారులు తమ తమ పోలీస్ స్టేషన్ల పరిధిలోని ప్రతి ప్రాంతాన్ని నిరంతరం సందర్శిస్తూ ఉండాలని,ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారం దిశగా చర్యలు చేపట్టి పోలీస్ శాఖపై నమ్మకాన్ని మరింతగా పెంచాలని కోరారు.వర్టికల్స్ వారీగా విధులలో ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులు,సిబ్బందికి ప్రసంసా పత్రాలను అందజేశారు.

# ఏఎన్ఎం లను పర్మినెంట్ చేయాలని కోరుతూ భారీ ప్రదర్శన

**భద్రాద్రి కొత్తగూడెం**


మణుగూరు మండల కేంద్రంలో ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నాబిసెకండ్ ఏఎన్ఎంలను వెంటనే పర్మినెంట్ చేయాలని, ప్రభుత్వం ఇచ్చినటువంటి నోటిఫికేషన్ రద్దు చేయాలని, కోరుతూ సోమవారం నాడు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయం ముందు చేస్తున్న దీక్షల నుండి ప్రదర్శనగా... అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ సెంటర్లో అంబేద్కర్ విగ్రహం ముందు నిరసనగా మానవహారం ఏర్పాటు చేశారు. బిబిఈకార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు ఆర్ లక్ష్మీనారాయణ పాల్గొని మాట్లాడుతూ సెకండ్ ఏఎన్ఎం లో గత ,18 సంవత్సరాలుగా హెల్త్ ఎమర్జెన్సీలో పనిచేస్తూ ప్రభుత్వం చెప్పినటువంటి అన్ని రకాల పనులు కొనసాగిస్తూ వస్తున్నటువంటి ఏఎన్ఎం లను పర్మినెంట్ చేయకుండా కొత్త నోటిఫికేషన్ ఇవ్వడం సరైంది కాదని, గతంలో తెలంగాణ రాష్ట్రం




ఆవిర్భావం జరిగితే ఏఎన్ఎం లను పర్మినెంట్ చేస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
సెకండ్ ఏఎన్ఎం లకు గతంలో 20శాతంవెయిటేజ్ ఉండేదని ఇప్పుడు జరుగుతున్న ఆందోళనతో ప్రభుత్వం పది కలిపి, 30% వెయిటేజ్ అవకాశం కల్పిస్తామని, చెబుతుందని, మిగిలిన పరీక్ష రాయాలంటూ అధికారులు ప్రకటించడం సరైంది కాదని , ప్రభుత్వం వీరిని పర్మినెంట్ చేయాలని , నోటిఫికేషన్నురద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. పేద ప్రజలకు సేవలందిస్తున్న ఏఎన్ఎం లను వారి సేవలను గుర్తించుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.
బిబిసిపిఐ మణుగూరు మండల, పట్టణ కార్యదర్శి జంగం మోహన్ రావు ,దుర్గ్యాల సుధాకర్ లు, గిరిజన సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షులు సోందే కుటుంబరావు మాట్లాడారు.
బిబిఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎస్కే సర్వర్ ,మంగి వీరయ్య ,రాము లు పాల్గొనగా ....సెకండ్ ఏఎన్ఎంలు ఇందిరా ,సుమలత, సంధ్య, ఈశ్వర రాణి ,సుజాత, శాంతకుమారి ,పార్వతి ,రాధా తదితరులు పాల్గొన్నారు.

# కరెంట్ షాక్ తో వ్యక్తి మృతి





**బాల్కొండ**

నిజామాబాద్ జిల్లా బాల్కొండలో విద్యుత్ షాక్ తగిలి ఒకరు మృతి చెందారు బాల్కొండ ఎస్సై గోపి తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం మధ్యాహ్నం సమయంలో సిమెంటు పైపులను క్రేన్ ద్వారా తరలిస్తుండగా క్రేన్ కు పదకొండు కె.వి విద్యుత్ తీగ తగలడంతో అక్కడే ఉన్న ఒక వ్యక్తి దానిని తాకడంతో విద్యుత్ షాక్ కు గురై కింద పడిపోయారు బాధితున్ని ఆర్మూర్ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు సదరు దృశ్యాలు కంటతడి పెట్టిస్తున్నాయి.

# సతీష్ ను హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**మెట్ పల్లి**



కన్నం సతీష్ ను హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ. పోలీస్ లు లా అండ్ ఆర్డర్ సక్రమంగా నిర్వహించకపోవడంతోనే వరుస హత్యలు జరుగుతున్నాయని. ఆరోపిస్తూ సోమవారం హత్యకు గురైన కన్నం సతీష్ బందువులు, స్నేహితులు, దళిత సంఘాలు పలు పార్టీల నాయకులు పట్టణంలోని పాత బస్టాండ్ జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. సుమారు గంట పాటు జరిగిన ధర్నాతో వాహనాలు ఎక్కడికక్కడ నిలిచి పోయాయి. మెట్పల్లి ఇంచార్జ్ డిఎస్పీ వెంకట స్వామి. ధర్నా ప్రాంతానికి చేరుకోవడం తో పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం చేస్తామని. డీఎస్పీ వెంకటస్వామి హామీ ఇవ్వడంతో రాస్తారోకో విరమించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ.. కన్నం సతీష్ ను హత్య చేసిన నిందితులు ఎవరో తెలిసిన పోలీసులు పట్టించుకోవడంలేదని. కోరుట్ల నియోజకవర్గంలో వరుసగా హత్యలు జరుగుతున్న పోలీసులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. స్నేహితుల ముసుగులో సతీష్ ను హత్య చేయడం దారుణమైన విషయం అని కేవలం దళితుడు అనే ఉద్దేశంతోనే కక్ష తో హత్య చేశారని ఆరోపించారు. కన్నం సతీష్ ను హత్య చేసిన హంతకుల ఆస్తులను ఆయన కుటుంబానికి రాసివ్వాలని డిమాండ్ చేశారు. దళితులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం పోలీసుల పై ఉందన్నారు. హత్య చేసిన నిందితులను వెంటనే అరెస్ట్ చేసి పీడీ యాక్ట్ నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

## న్యాయవాదులకు హెల్త్ కార్డ్

**మెట్ పల్లి**



న్యాయవాదులకు హెల్త్ కార్డులు పంపిణీ చేసిన మెట్పల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి
ఈ సందర్భంగా అధ్యక్షుడు లింబాద్రి మాట్లాడుతూ ప్రతి న్యాయవాదికి అడ్వకేట్ వెల్ఫేర్ ట్రస్ట్ ద్వారా రెండు లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ ఇస్తుందని కానీ ప్రభుత్వం న్యాయవాదులకు ఐదు లక్షల రూపాయ లు పెంచాలని రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారికి విజ్ఞప్తి చేశారు అందరికీ హెల్త్ కార్డు లు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు వజ్జల శ్రీనివాస్ సెక్రెటరీ తెడ్డుఆనంద్ న్యాయవాదులు వెంకట నరసయ్య సుమలత స్రవంతి శ్రీనివాస్ రెడ్డి రాజారెడ్డి జగన్ మహేష్ తదితరులు పాల్గొన్నారు

# మెట్ పల్లి లో మరో హత్య

**మెట్ పలి**



అర్ధరాత్రి యువకుని హత్యతో పట్టణం ఉలిక్కి పడింది. గత కొద్ది రోజులుగా కోరుట్ల, మెట్పల్లి పట్టణాలలో వరుస హత్యలు జరుగుతుండడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ..ఆదివారం అర్ధరాత్రి పట్టణంలోని శక్తి బార్ గల్లీలో పట్టణంలోని ఇందిరా నగర్ కు చెందిన కన్నం సతీష్ (30) అనే యువకున్ని గుర్తు తెలియని వ్యక్తులు ఇటుకలు బండరాళ్లతో కొట్టి అతి దారుణంగా హత్య చేశారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. సతీష్ మరో యువకుడు ఇద్దరు కలసి బార్ లో బీర్ కొనుక్కొని బార్ సమీపంలో సేవిస్తుండగా అక్కడికి వచ్చిన కొందరు యువకులు సతీష్ తో గొడవకు దిగారు మాట మాట పెరగడంతో సతీష్ ను పక్కనే ఉన్న ఇటుకల పై పడవేసి ఇటుకలు, బండరాళ్లతో కొట్టి చంపారు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో అక్కడికి చేరుకున్న పోలీసులు రక్తపు మడుగులో పడివున్న సతీష్ ను పరిశీలించగా అప్పటికే మరణించి ఉన్నాడు. పోలీసులు మృత దేహాన్ని స్థానిక ప్రభుత్వ సామాజిక ఆసుపత్రికి తరలించారు. పాత కక్షల కారణంగానే హత్య జరిగి ఉండవచ్చని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. సతీష్ కు బార్య 18 నెలలు, 2 నెలల కుమారులు ఉన్నారు.

# చెడు వ్యసనాలకు బానిసలు కావద్దు

**కమ్యూనిటీ పోలీసింగ్ లో ఏఎస్ఐ శంకర్**

**బాల్కొండ**



నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండల పరిధిలోని కిషన్ నగర్ చిట్టాపూర్ గ్రామాలలో ఆదివారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బాల్కొండ ఏఎస్ఐ శంకర్ కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమం నిర్వహించారు .ఈ సందర్భంగా గ్రామస్తులకు గంజాయి గుట్కా మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్ప్రర్మనాలు ఆన్లైన్ మోసాలు సైబర్ నేరాలు సిసి కెమెరాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు .వాహనదారులు వాహనాలు నడిపేటప్పుడు ఎలిమెంటు తప్పకుండా ధరించాలని మద్యం తాగి వాహనాలు నడపవద్దని అన్నారు ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ జై మాత్రావ్' కానిస్టేబుల్ నరేష్ ,సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# అనాధ పిల్లలకు నిత్యావసర వస్తువులు పంపిణీ

**ప్రభుత్వ న్యాయవాది కనుకుల సంజీవ రెడ్డి**

**జమ్మికుంట**




ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక పిల్లని అనాధలు చేసిన వారు కొందరైతే,పుట్టగానే తల్లిదండ్రులును కోల్పోయిన వారు కొందరు కాగా వారికి చేయూత నిచ్చుటకు కరీంనగర్ కోర్టులో ప్రభుత్వ న్యాయవాది గా విధులు నిర్వహిస్తున్న కనుకుల సంజీవ రెడ్డి జమ్మికుంట మున్సిపల్ పరిధి లోని కొత్తపల్లి లో ఉన్న స్పందనా అనాధ ఆశ్రమంలోని పిల్లలకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ న్యాయవాది కనుకుల సంజీవ రెడ్డి మాట్లాడుతూ తనది హుజురాబాద్ నియోజకవర్గం లోని మల్లన్నపల్లె గ్రామమని ఈ ప్రాంతంలో అనాధ అనాధాశ్రమం ఉందని తన మిత్రుల ద్వారా తెలుసుకొని, అనాధ పిల్లలకి ఎలాగైనా సహాయం అందించాలని అనాధ ఆశ్రమ నిర్వాహకులు వీరస్వామికి ఫోన్ చేయగా వారికి అవసరమైనటువంటి నిత్యవసర వస్తువుల వివరాలు తెలుపగా, ఆదివారం రోజున పిల్లలకు బిస్కెట్ ప్యాకెట్స్ తో పాటు స్నానాలకు అవసరమైన మగ్గు బకెట్లు, పిల్లలు పడుకోవడానికి చాపలు, బియ్యాన్ని కూడా అందించడం జరిగిందని, అనంతరం విద్యార్థుల ఆశ్రమంలో చేరడానికి గల కారణాలను అడిగి తెలుసుకుని, భవిష్యత్తులో వారి ఉన్నత చదువులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని, ఇదే ఆశ్రమంలో చదువుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానాల్లో నిలిచేటువంటి విద్యార్థులు కూడా ఇలాంటి అనాధా శ్రమాలలో ఉండేటువంటి మరికొంత మంది పిల్లలకి భవిష్యత్తులో చేయూతని చేయాలని, ఆశ్రమంలో ఉన్న విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఇలాంటి అనాధ పిల్లలకి సంపాదించిన దానిలో కొంత అందిస్తూ, వారికి బంధువులుగా, తల్లిదండ్రులగా, కుటుంబ బంధాలను మనం అందించాలని సమాజానికి పిలుపునిచ్చారు. అనంతరం అనాధా శ్రమంలోని ప్రాంగణంలో ఒక మొక్కను నాటి, అనాధాశ్రమానికి వచ్చేటువంటి మిగతా దాతలు కూడా అనాధ పిల్లలకి అవసరమైన ముఖ్యమైన వస్తువుల అందిస్తూ వారికి చేయూతనివ్వాలని పిలుపునిచ్చారు. అనంతరం అనాధ పిల్లలను చేరదీసి సొంత పిల్లలలాగా చూసుకుంటూ చదువులు చెప్పిస్తున్న వీరస్వామిని అభినందించారు. అనంతరం పిల్లలకి నిత్యవసర వస్తువులు అందజేసిన కనుకుల సంజీవ రెడ్డి ఆశ్రమ విద్యార్థులు నిర్వాహకులు శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ న్యాయవాది కణుకుల సంజీవరెడ్డి తో పాటు శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి, డాక్టర్ శ్రీనివాస్, కుమార్, ఆశ్రమ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు మధ్యలో వాటర్ వాల్వు

**జమ్మికుంట**



జమ్మికుంట పట్టణంలోని శివాలయం (బొమ్మల గుడి) దగ్గర ఏర్పాటు చేసిన వాటర్ వాల్ పైపు రోడ్డు మధ్యలో ఏర్పాటు చేయడం వల్ల ప్రమాదాలకు గురవుతున్నారు ఇంతకుముందు బండి మీద వచ్చే వ్యక్తికి గాయాలయ్యాయి సోమవారం ఉదయం కారు ప్రమాదానికి గురి అయింది ఇప్పటికైనా స్పందించి మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు కమిషనర్ వార్డ్ కౌన్సిలర్ స్పందించి తొలగించి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు

# గరీబ్ పేట గ్రామంలో ఉచిత వైద్య శిభిరం.

**కొత్తగూడెం**









భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గరీబ్ పేట గ్రామంలో దూడపాక రాజయ్య మెమోరియల్తో ఆదర్శ సేవా సమితి ఫౌండర్ వికాస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎంపిటిసి కసనబోయిన భద్రం. ఉచిత వైద్య శిబిరంలో ఎం.డి-చెస్ట్ %d% స్లిప్ అనియా ఎఫ్.సీసీఎస్ %d% ఐడిసిసిఎం-ఎమర్జెన్సీ %d% క్రిటికల్ కేర్ (అపోలో-చెన్నై %d% కేర్ - హైదరాబాద్ డాక్టర్ బాబురావు, ప్రముఖ డెంటల్ వైద్య నిపుణులు డాక్టర్ పి. కవిత, ఎం.డి-ఎఫ్.సి.ఎం. దయాబెటాలజీ (బిఎంజె-పోర్టస్ ఢిల్లీ) సీనియర్ షుగర్ వ్యాధి నిపుణులు డాక్టర్ జయ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ రోగాలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలి, ఏదైనా ఆరోగ్య సమస్యలు వస్తే నిర్లక్ష్యం వహించకుండా వెంటనే డాక్టర్ ను సంప్రదింపులు చేసి వైద్య పొందాలని అన్నారు. వర్షాకాలంలో వచ్చే జబ్బుల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజలకు వైద్య సేవలు అందించి వారికి మందులు ఉచితంగా అందించారు. ఆదర్శ సేవా సమితి నిర్వాహకుడు వికాస్ మాట్లాడుతూ మా యొక్క సేవాసమితి నుంచి మరికొన్ని ఉచిత ఆరోగ్య శిబిరాలు కూడా రానున్న రోజులలో పెడుతున్నాం మాకు ప్రజల సహకారము మహిమ సహకారం ఉంటే ఇంకా అన్ని విధాలుగా సేవలు చేయడానికి ముందు వస్తాము ఈ కార్యక్రమంలో కళావతి, వెంకటేష్, షరీఫ్, వినోద్, అబ్బు, ప్రసన్న, లీలావతి, తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

మెమోరియల్తో ఆదర్శ సేవా సమితి ఫౌండర్ వికాస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎంపిటిసి కసనబోయిన భద్రం. ఉచిత వైద్య శిబిరంలో ఎం.డి-చెస్ట్ %d% స్లిప్ అనియా ఎఫ్.సీసీఎస్ %d% ఐడిసిసిఎం-ఎమర్జెన్సీ %d% క్రిటికల్ కేర్ (అపోలో-చెన్నై %d% కేర్ - హైదరాబాద్ డాక్టర్ బాబురావు, ప్రముఖ డెంటల్ వైద్య నిపుణులు డాక్టర్ పి. కవిత, ఎం.డి-ఎఫ్.సి.ఎం. దయాబెటాలజీ (బిఎంజె-పోర్టస్ ఢిల్లీ) సీనియర్ షుగర్ వ్యాధి నిపుణులు డాక్టర్ జయ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ రోగాలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలి, ఏదైనా ఆరోగ్య సమస్యలు వస్తే నిర్లక్ష్యం వహించకుండా వెంటనే డాక్టర్ ను సంప్రదింపులు చేసి వైద్య పొందాలని అన్నారు. వర్షాకాలంలో వచ్చే జబ్బుల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజలకు వైద్య సేవలు అందించి వారికి మందులు ఉచితంగా అందించారు. ఆదర్శ సేవా సమితి నిర్వాహకుడు వికాస్ మాట్లాడుతూ మా యొక్క సేవాసమితి నుంచి మరికొన్ని ఉచిత ఆరోగ్య శిబిరాలు కూడా రానున్న రోజులలో పెడుతున్నాం మాకు ప్రజల సహకారము మహిమ సహకారం ఉంటే ఇంకా అన్ని విధాలుగా సేవలు చేయడానికి ముందు వస్తాము ఈ కార్యక్రమంలో కళావతి, వెంకటేష్, షరీఫ్, వినోద్, అబ్బు, ప్రసన్న, లీలావతి, తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఉరవకొండ నియోజకవర్గంలో 10 వేల దొంగ ఓట్లు ఉన్నాయి



**ఉరవకొండ : ఆగస్ట్ 21,**

ఉరవకొండ నియోజకవర్గంలో ఓట్ల తొలగింపు వ్యవహారంలో అధికారులు సస్పెన్షన్ పై టీడీపీ చేస్తున్న హంగామా పై మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి ఫైర్ అయ్యారు. ఓట్ల తొలగింపు ప్రక్రియలో అధికారులు మృతి చెందిన వారి ఓట్లు తొలగించే సమయంలో వారికి నోటీసులు ఇవ్వకుండా ఓట్లు తొలగించారని కేవలం ప్రొసీజర్ పాటించకపోవడం వల్లనే చర్యలు తీసుకున్నారే తప్ప అందులో వారు చేసిన తప్పేమీ లేదన్నారు.సోమవారం ఉరవకొండ మండలం వై.రాంపురం లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ప్రస్తుత, పూర్వపు జెడ్పి సీఈఓ ల సస్పెన్షన్ పై మాట్లాడుతూ ప్రస్తుత జెడ్పి సీఈఓ భాస్కర్ రెడ్డి, అంతకుముందు అదే స్థానంలో పని చేసిన శోభా స్వరూపరాణి లపై ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సిఫార్సు చేయడాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు గొప్ప విజయం సాధించినట్లు గా సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. వాస్తవానికి 2019 -20, 21 సంవత్సరాల లో ఓటర్ల సవరణ సందర్భంగా జరిగిన చిన్న చిన్న పొరపాట్లు అంటే మరణించిన వారికి సంబంధించి కుటుంబ సభ్యులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా, నోటీస్ ఇవ్వక పోవడంతో కారణంగా చూపుతూ ఎన్నికల కమిషన్ వారిద్దరి పై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సిఫార్సు చేయడమే జరిగిందన్నారు.దానికి అనుగుణంగానే ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు.అయితే ప్రస్తుతం జరుగుతున్న ఓటర్ల జాబితా పరిశీలనకు (వేరిఫికేషన్) అధికారుల సస్పెన్షన్ కు ఎలాంటి సంబంధం లేదన్నారు.ప్రస్తుతం ఉరవకొండ నియోజకవర్గంలో దాదాపు 10 వేల ఓట్లు చనిపోయిన వారి, ఇతర ప్రాంతాల్లో నివసిస్తున్న వారు, రెండు చోట్లా ఓట్లు కలిగిన వారు ఉన్నారని వాటన్నింటినీ పై సమగ్ర విచారణ జరిపించాలని నియమ, నిబంధనలను అనుగుణంగా తగు చర్యలు తీసుకోవాలని ఎన్నికల కమిషన్ కు తాము పిర్యాదు చేసినట్లు వెల్లడించారు.దానిపై విచారణ జరుగుతోందని వాటిని తొలగించే వరకు తమ పోరాటం ఆగదన్నారు. కానీ అధికారులను సస్పెండ్ చేయడాన్ని తమ విజయం సాధించినట్లు టిడిపి సోషల్ మీడియాలో ప్రచారం చేసుకుంటున్నారని వారి అవివేకం,అమాయకత్వానికి ఇది నిదర్శనం అన్నారు.ఇదంతా పదివేల దొంగ ఓట్లను తొలగించాలని తాము ఫిర్యాదు చేశామనీ ఈ దొంగ ఓట్ల తొలగింపు ప్రక్రియ సక్రమంగా జరగకుండా అధికారులను భయపెట్టేలా ఒత్తిడికి గురి చేసేలా తెలుగుదేశం పార్టీ నాయకులు ఇలా ప్రవర్తిస్తున్నారని ఎట్టి పరిస్థితులలో వచ్చే ఎన్నికలలో ఒక్క దొంగ ఓటు కూడా పడకుండా ,అక్రమ ఓట్లన్నీ తొలగించేలా చర్యలు తీసుకుంటామని ఆయన వెల్లడించారు.అధికారులు కూడా టిడిపి చేస్తున్న హంగామాకు ఏమి భయపడే అవసరం లేదని భారత ఎలక్షన్ కమిషన్ సూచించిన మార్గదర్శకాల ప్రకారం ఇతర ప్రాంతాలలో ఓట్లు వేసి తిరిగి ఇక్కడ కూడా ఓట్లు నమోదు చేసుకుని వచ్చి రెండు ప్రాంతాలలో ఓట్లు వేస్తున్నారని, వారందరూ ఓట్లు కచ్చితంగా తొలగించేలా చర్యలు చేపట్టాలని ఆయన అధికారులకు విజ్ఞప్తి చేశారు.కౌకుంట్ల పంచాయతీ పరిధిలోని డిబిటి ద్వారా 11 కోట్లు, నాన్ డిబిటి ద్వారా 20 కోట్లు ప్రజలకు లబ్ది చేకూరిందన్నారు.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా పని చేస్తోందని దీనిపై సంతోషాన్ని, విశ్వవాసాన్ని, నమ్మకాన్ని చూపిస్తున్నారన్నారు.వై. రాంపురంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ళు మంజూరు చేయడం జరుగుతుందని జగన్మోహన్ రెడ్డి పాలనతో ప్రజల్లో గౌరవం, ఆత్మ విశ్వాసం, జీవన ప్రమాణాలు బాగా పెరిగాయన్నారు.జలజీవన్ మిషన్ ద్వారా నియోజకవర్గంలో ని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన త్రాగునీరు అందించడానికి పనులు జరుగుతున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు, వైస్సార్సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కనగర్తిలో బాల వికాస ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**ఇల్లందకుంట**

వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తమ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకొని వ్యాధుల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ తేజస్విని, బాల వికాస జమ్మికుంట సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన గ్రామస్తులకు సూచించారు . ఇల్లంతకుంట మండలంలోని కనగర్తి గ్రామంలో హన్మకొండ లక్ష్మీ నరసింహ హాస్పిటల్ వైద్యులతో కలిసి బాలవికాస ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. లక్ష్మీ నరసింహ హాస్పిటల్ వైద్యులు 169 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. లక్ష్మీ నరసింహ హాస్పిటల్ డాక్టర్లు తేజస్విని, బాల వికాస జమ్మికుంట సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన మాట్లాడుతూ ఇప్పటివరకు 9 గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి 2వేల మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు.వాన కాలంలో వ్యాపించే వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ,వానాకాలంలో డెంగ్యూ మలేరియా వంటి ప్రమాదకరమైన వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నందున ప్రజలు తమ పరిసర ప్రాంతాలలో నీటి విలువ ఉండకుండా చూసుకోవాలని ,అనునిత్యం పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ వ్యాధుల బారిన పడకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని అన్నారు .ముఖ్యంగా వర్షాకాలంలో పిల్లలకు వృద్ధులకు ఎక్కువగా అంటువ్యాధులు సోకే అవకాశాలు మెండుగా ఉంటాయని ఒకరి నుండి మరొకరికి వ్యాధులు సోకకుండా ఉండేందుకు సామాజిక దూరాన్ని పాటిస్తూ ఎప్పటికప్పుడు పరిశుభ్రత పాటిస్తు ఏమైనా వ్యాధి లక్షణాలు కనిపిస్తే వెంటనే డాక్టర్ను సంప్రదించాలని వారు సూచించారు .ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో వర్షపునీరు నిలువ ఉండకుండా చూసుకోవాలని నీరు నిల్వ ఉన్నట్లయితే వాటిల్లో దోమలు అధిక మొత్తంలో గుడ్లు పెట్టి వాటి సంతాన ఉత్పత్తిని పెంచుకొని వ్యాధులకు కారకాలుగా మారే ప్రమాదం ఉందని అలా జరగకుండా ఎప్పటికప్పుడు తమ ప్రాంతాలలో పారిశుద్ధ్యం కార్యక్రమాలను నిర్వహించుకుంటూ ప్రజల ప్రాణాలను రక్షించుకోవాలని సూచించారు .

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మట్ట రజిత వాసుదేవరెడ్డి ఎంపీటీసీ దరుగుల రమ ఉప సర్పంచ్ సామాను మహేందర్ పంచాయితీ కార్యదర్శి కిషన్ హన్మకొండ లక్ష్మీనరసింహ ఆసుపత్రి వైద్యులు తేజస్విని, పీఆర్వోలు సుభాష్ సిస్టర్స్ స్వరాజ్యం, కృష్ణవేణి బాల వికాస జమ్మికుంట సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన కోఆర్డినేటర్లు సంధ్య సరోజన సుమలత తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల ప్రధానోపాధ్యాయులకు "ఉన్నతి" శిక్షణ



**భూపాలపల్లి**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న ప్రధానోపాధ్యాయులకు జిల్లా కేంద్రంలో ఉన్నతి శిక్షణ కార్యక్రమమును స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్ రామ్ కుమార్ అధ్యక్షతన ప్రారంభమైనది. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల ప్రస్తుత విద్యా పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని 2023-24 విద్యా సంవత్సరం నుండి ఆయా తరగతులకు చెందిన సామర్థ్యాలు అభ్యసన ఫలితాలు సాధన కోసం అందుకు అవసరమైన కనీస స్థాయి సామర్థ్యాల సాధనతో ప్రారంభించి తరగతి వారి సామర్థ్యాలు అభ్యసన ఫలితాల సాధన కోసము ఉన్నతి అభ్యసనాభివృద్ధి కార్యక్రమంలో భాగంగా కార్యాచరణ ప్రణాళికను ప్రభుత్వం రూపొందించినది. ఉన్నతి శిక్షణ కార్యక్రమంలోని అంశాలను పాఠశాల స్థాయిలో అమలు పరచాలని ఈ లెర్నింగ్ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రాం లో భాగంగా సామర్థ్యాదారితంగా పాఠ్యప్రణాళికను ఏర్పాటు చేసుకొని తరగతి గదిలో అమలుపరచాలని, ఉన్నతి కార్యక్రమం 6 నుండి 9వ తరగతి వరకు ఉంటుందని పదవ తరగతి వారికి లక్ష్య అనే కార్యక్రమం ద్వారా విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించేలా జిల్లాలో ఉన్న ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు ప్రణాళికలను ఏర్పాటు చేసుకొని పాఠశాల స్థాయిలో వాటిని అమలు పరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్వాలిటీ కోఆర్డినేటర్ కాయిత లక్ష్మణ్ గారు మాట్లాడుతూ ఉన్నతి కార్యక్రమం యొక్క లక్ష్యాలను మరియు ఉద్దేశాలను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమం ప్రాథమిక స్థాయిలో ఎఫ్ ఎల్ ఎన్ పేరుతో విద్యార్థులలో మౌలిక భాషా గణిత సామర్థ్యాల సాధనకు ఎంతగానో తోడ్పడుతుందని అలాగే సెకండరీ స్థాయిలో ఆరు నుండి తొమ్మిదవ తరగతి వరకు ఈ శిక్షణా కార్యక్రమం విద్యార్థులలో సామర్థ్యాల సాధనకు కృషిచేసి విద్యార్థి యొక్క సర్వతోముఖాభి .వృద్ధికి తోడ్పడేలా రాష్ట్ర విద్యాశాఖ ఈ కార్యక్రమమును రూపొందించిందని ప్రతి ప్రధానోపాధ్యాయుడు తన పాఠశాలలో అమలు పరచాలని విషయాల వారీగా విద్యార్థులు సామర్థ్యాలను సాధించడంలో ఈ శిక్షణ ఉపయోగపడుతుందన్నారు. ఈ శిక్షణను రిసోర్స్ పర్సన్ లు రాజ మల్లయ్య, సారంగపాణి, రఘు కుమార్ , సునీల్ వ్యవహరించారు. శిక్షణ కార్యక్రమంలో విషయమును సులువుగా అర్థమయ్యేలా సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి శిక్షణను నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో భూపాలపల్లి మహదేవ్పూర్ మహాముత్తారం కాటారం మల్హర్ రావు పలిమెల మండలాలకు చెందిన ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొనడం జరిగింది

# మాస్టర్ ప్లాన్ ఫైనల్ కాకముందే ఎలా రద్దు చేస్తారు?-మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్

**( నిర్మల్**



నిర్మల్ పట్టణంలో నూతనంగా ఏర్పాటుచేసిన మాస్టర్ ప్లాన్ కేవలం డ్రాఫ్ట్ మాత్రమేనని ఫైనల్ కాదని,కాకముందె ఎలా రద్దు చేస్తారని నిర్మల్ మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ తెలిపారు.సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నిర్మల్ మాజీ శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన మాస్టర్ ప్లాన్ ని ఒక అంశంగా తీసుకొని రాజకీయ లబ్ధి కోసమే ఇవన్నీ చేస్తున్నాడని ఆయన అన్నారు.1990లోనే మాస్టర్ ప్లానుని తయారు చేశారని 33 సంవత్సరాల తర్వాత ప్రస్తుత మాస్టర్ ప్లాన్ తయారు చేశామన్నారు. ఇది కేవలం నిర్మల్ లో మాత్రమే కాదు రాష్ట్ర మొత్తం మీద మాస్టర్ ప్లాన్ తయారు చేయాలన్నది ప్రభుత్వ భావనని ఆయన అన్నారు. అప్పట్లో 57 వేల జనాభా కనుగుణంగా మాస్టర్ ప్లాన్ తయారు చేశారని ఆయన అన్నారు.మాస్టర్ ప్లాన్ ని రద్దు చేయడం కుదరదని, అవసరమైతే ప్రస్తుత మాస్టర్ ప్లాన్ లో ఏమైనా మార్పులు చేర్పులు ఉంటే అందరం కలిసి మార్పులు చేసుకునే అవకాశం ఉందని అవసరమైతే మరొకసారి కౌన్సిల్ తీర్మానం చేద్దామని ఆయన అన్నారు.అనవసరంగ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డిని,బిఆర్ఎస్ నాయకులను బదనాం చేయడం సమంజసం కాదని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు,బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

# కోటేగంటి నబి రసూల్ కు జాతీయ సేవా పురస్కారం

**విశాఖపట్నం : ఆగస్ట్ 21,**




ఉభయ రాష్ట్రాల యం.బి.సి. గౌరవ అధ్యక్షులు,మరియు దాసరినారాయణరావు కల్చరల్ అకాడమీ విశాఖరత్న కళా పరిషత్ (రి)సంయక్త చైర్మన్ చేతులు మీదగా డా. బి.అర్.అంబేద్కర్ జాతీయ సేవా పురస్కారం అందుకున్న తాడిపత్రి నూర్ భాషా (దూదేకుల) సేవా సంఘం గౌరవ అధ్యక్షులు కోటేగంటి నబి రసూల్ ..సోమవారం విశాఖపట్నం జీ.వి.కే.కాలేజీ ఎదురుగా జిల్లా పౌర గ్రంధాలయం ఏ.సి.ఆడిటోరియంలో దాసరినారాయణరావు కల్చరల్ అకాడమీ విశాఖరత్న కళా పరిషత్ (రి)సంయక్త చైర్మన్ ఫౌండేర్ పి.ఎ.భాస్కర్ నిర్వాహణలో వివిధ రంగాలలో నిష్ణాతులైన ప్రముఖులకు డా. బి.అర్.అంబేద్కర్ జాతీయ సేవా పురస్కారాలు,మరియు డా.దాసరినారాయణరావు సేవా పురస్కారాలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ఉభయ రాష్ట్రాల యం.బి.సి. గౌరవ అధ్యక్షులు మరియు వై.యస్.ఆర్.సి.పి నాయకులు డా. ఆకుమళ్ళ నాని మరి కొందరు ప్రముఖులు ముఖ్య అతిథులుగా పాల్గొని అన్ని రంగాల్లో స్వచ్ఛంద సేవా చేసిన వారిని కొంత మందిని మాత్రమే సెలక్ట్ చేసి ఈ పురష్కారం ఇవ్వడం జరుగుతుంది ఈ సంవత్సరం కేవలం అతి కొద్దిమంది కీ ప్రాముఖ్యత కల్పించి వారికి ఈ పురస్కారాలు ప్రముఖులు చేతుల మీదుగా అందించడం జరిగింది, అందులో ముందుగా , కోటేగంటి నబి రసూల్ గౌరవ అధ్యక్షులు నూర్ భాషా (దూదేకుల) సేవా సంఘం గత రెండు సంవత్సరాలుగా చేస్తున్న అనేక సేవల్ని గుర్తించి ఈ రోజు విశాఖ జిల్లాలో డా. బి.అర్.అంబేద్కర్ జాతీయ సేవాపురస్కారం ముఖ్య అతిథి గా వరల్డ్ రికార్డ్స్ హొల్డర్,ఆంధ్ర సోనూ సూద్,ఉభయ రాష్ట్రాల యం.బి.సి.గౌరవ అధ్యక్షులు మరికొంత మంది ప్రముఖులు పాల్గొని అవార్డు అందచేశారు.కోటేగంటి నబి రసూల్ మాట్లాడుతూ ముందుగా డా. బి.అర్.అంబేద్కర్ జాతీయ సేవాపురస్కారం, నా తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ మాకు ఇంతటి మహత్తర గుర్తింపు కల్పించిన 1999 నుంచి ఇప్పటివరకు సహకారం అందించిన రాజకీయనాయకులకు ,పెద్దలకు, కుల సంఘ పెద్దలకు, నా కుటుంబ సభ్యులకు, నాతోటి మిత్రులకు, ఏ కష్టం వచ్చినా, ఏ నష్టం వచ్చినా, నేనున్నా కదా, మంచి చేసే దాంట్లో,ఎందాకైనా నీకు తోడుగా నీకు నీడగా ఉంటా అనే వ్యక్తి మా బాణా నాగేశ్వర్ రెడ్డి అన్నకి జన్మతః రుణ పడి ఉంటాను అది కూడా

డా. బి.అర్.అంబేద్కర్ దేశ బడుగు వర్గాల ఆరాధ్య దైవం, రాజ్యాంగ నిర్మాత ప్రతీ పేద వాడు చట్ట సభల్లో ప్రాముఖ్యత కల్పించడం వలనే ఇవ్వాల చట్ట సభల్లో అడుగు పెట్టారంటే అది కేవలం డా. బి.అర్.అంబేద్కర్ గారు నిర్మించిన రాజ్యాంగ వలనే అటువంటి మహోన్నత వ్యక్తి కీ ముందుగా నా హృదయపూర్వక ధన్యవాదములు సమస్త దేశ ప్రజలందరూ గుండెల్లో చిరస్థాయి నిలిచిపోయి చెరగని ముద్ర వేసుకొన్న ఒకే ఒక్కరు మహోన్నత మైన వ్యక్తి డా.బి.అర్.అంబేద్కర్ గారు మాత్రమే,అటువంటి గొప్ప మహోన్నత వ్యక్తి పేరు మీద నేను డా. బి.అర్.అంబేద్కర్ జాతీయ సేవా పురస్కారం ఏంతో మంది ప్రముఖుల మరియు ఉభయ రాష్ట్రాల యం.బి.సి. గౌరవ అధ్యక్షులు,మరియు దాసరినారాయణరావు కల్చరల్ అకాడమీ విశాఖరత్న కళా పరిషత్ (రి)సంయక్త చైర్మన్ చేతుల మీదుగా అందుకోవడం నా జన్మ సుకృతం అయింది ఈరోజు ఏంతో గర్వంగాను ఎనలేని సంతోషంగా ఉంది, ఈ జాతీయ పుష్కర అవార్డును జన్మనిచ్చిన తల్లి తండ్రికి నూర్ భాషా (దూదేకుల) సేవా సంఘానికి అంకితం చేస్తున్నాను విశాఖ రత్న పి.ఏ.భాస్కర్,నాని కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియ జెస్తూన్నాను ఈ కార్యక్రమంలో,మాజీ కార్పొరేటర్ సాంబశివరావు,జాతీయ అధ్యక్షులు చింతాడ.సూర్యం ఇంకా అనేక మంది ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# బండి సంజయ్ ఏపీ టూర్ రద్దు

**హైదరాబాద్ : 21:**



భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యటన రద్దయింది. హైదరాబాద్ నుంచి గన్నవరం విమానం 4 గంటలు ఆలస్యం కావడంతో పర్యటన రద్దు చేసుకున్నట్లు బీజేపీ శ్రేణులు వెల్లడించాయి. ఈ క్రమంలో సోమవారం మధ్యాహ్నం వర్చువల్ ద్వారా ఓటర్ చేతన్ అభియాన్ కార్యక్రమంలో బండి సంజయ్ పాల్గొని ప్రసంగించనున్నారు.తెలంగాణ బీజేపీ నేత బండి సంజయ్ ఏపీ పార్టీ వ్యవహారాలను కూడా చూసుకుంటున్నారు. తెలంగాణ బాధ్యతల నుంచి తప్పించిన బీజేపీ అధిష్టానం.. ఆయనకు బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ప్రమోషన్ ఇచ్చింది. ఆయన సేవలను ఇతర రాష్ట్రాల్లోనూ వినియోగించుకోవాలని బీజేపీ భావిస్తోంది.ఈ నేపథ్యంలోనే ఏపీ ఓటర్ల నమోదు ప్రక్రియను సమీక్షించనున్నట్లు ఇప్పటికే ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ తోపాటు ఓటర్ల నమోదు ప్రక్రియ బాధ్యతలను పార్టీ నాయకత్వం ఆయనకు అప్పగించింది.

# యువత కోసం బీసీవై పార్టీ "ఉద్యోగాల సంబరం"

**మొదటి దశలో యువతకు 50 వేల ఉద్యోగాలు**

**500 ప్రముఖ కంపెనీల్లో ఉద్యోగాలకు అవకాశం..**

**సెప్టెంబర్ 2,3 తేదీల్లో జాబ్ మేళా నిర్వహణ వివరాలు వెల్లడించిన పార్టీ అధినేత రామచంద్ర యాదవ్**



**అమరావతి , ఆగస్ట్ 21 :**

రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య వేధిస్తోంది.. అధికారిక లెక్కల ప్రకారమే ఆంధ్ర ప్రదేశ్ లో సుమారుగా 13 లక్షల మంది నిరుద్యోగులు ఉన్నట్టు అంచనా.. దశాబ్దాల నుండి రాజకీయం చేస్తున్న ప్రధాన పార్టీలు వారిని ఓటు బ్యాంకుగా చూస్తున్నాయి, తప్ప భవితను బాధ్యత స్వీకరించడం లేదు.. అందుకే.. రాష్ట్ర యువత భవితను తీర్చిదిద్దే మహత్తర బాధ్యతను భుజాన వేసుకున్న "భారత చైతన్య యువజన పార్టీ" భారీ ఉద్యోగాల సంబరం నిర్వహించనుంది.. మొదటి దశలో సుమారు 500 కంపెనీల్లో 50 వేలకు పైగా ఉద్యోగాలు కల్పనే లక్ష్యంగా సెప్టెంబర్ 2,3 తేదీల్లో ఎంపిక ప్రక్రియ నిర్వహించనుంది.. ఈ పూర్తి వివరాలను ఈరోజు పార్టీ అధినేత రామచంద్ర యాదవ్ ఈరోజు మీడియాకు వెల్లడించారు. పార్టీ నేతలతో కలిసి "బీసీవై ఉద్యోగాల సంబరం" పోస్టర్ ఆవిష్కరించారు.. ఆ వివరాలు ఇవే..

మంగళగిరిలోని హ్యాపీ రిసార్ట్స్ లో సెప్టెంబర్ 2,3 తేదీల్లో జరిగే ఇంటర్వ్యూల్లో అదే రోజు ఎంపికైన వారికి నియామక పత్రాలు అందించడం జరుగుతుందన్నారు. 18 నుండి 35 సంవత్సరాల వయస్సు మధ్యలోని ఎస్ ఎస్ సీ నుండి డిగ్రీ, పిజీ, ఇంజనీరింగ్, ఎంబీఏ, ఎంసీఏ చదివిన నిరుద్యోగులు ఈ జాబ్ మేళాలో పాల్గొనవచ్చని, ఆన్ లైన్ ద్వారా ధరఖాస్తు చేసుకుని ఇంటర్వ్యూలకు హాజరు కావాలని చెప్పారు. అర్హతలను బట్టి రూ. 13 వేల నుండి రూ. లక్షన్నర వరకూ వేతనం లభించే ఉద్యోగాలు ఈ జాబ్ మేళాలో పొందవచ్చని చెప్పారు.

జగన్ అత్యంత అసమర్థ ముఖ్యమంత్రి - రామచంద్ర యాదవ్ ధ్వజం

ఈ సందర్భంగా నిర్వహించిన ప్రెస్ మీట్ లో ప్రభుత్వ వైఖరి, సీఎం పాలన, రెండు పార్టీల తీరుపై బీసీవై అధినేత తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.. ఈ నాలుగేళ్లలో ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించలేని అసమర్థ చేతగాని ప్రభుత్వం ఏదైనా ఉంది అంటే అది జగన్మోహనరెడ్డి సర్కారేనని విమర్శించారు. రాష్ట్రంలో ఉద్యోగాలు, ఉపాధి లేక యువతీ యువకులు ఇబ్బందులు పడుతుంటే రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోగా, సర్కారు పెద్దల అవినీతి దాహానికి యువత మత్తు పదార్థాలను బానిసలు అయ్యేలా తయారు చేస్తున్నారని విమర్శించారు.. దీని వల్ల యువత భవిష్యత్తు నాశనం అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా జగన్మోహనరెడ్డి తన రాజకీయ స్వార్థం కోసం రెండు లక్షల 50 వేల మంది వాలంటీర్ల భవిష్యత్తును నాశనం చేస్తున్నారని విమర్శించారు. నేడు సమాజంలో చిన్న చిన్న కూలీ నాలి పనులు చేసుకునే వారు కూడా రూ. 15 వేల నుండి 30 వేల వరకూ సంపాదించుకుంటుంటే డిగ్రీ, పీజీలు చేసిన వారు కేవలం రూ. 5 వేల జీతంతో వాలంటీర్లుగా వారి భవిష్యత్తు లేకుండా అయిపోతుందనీ దీన్ని వాలంటీర్లు తెలుసుకోవాలన్నారు. జగన్మోహనరెడ్డి తన రాజకీయ స్వార్థంతో వారి సేవలను అలా వినియోగించుకుంటూ వారి భవిష్యత్తును నాశనం చేస్తున్నారని దుయ్యబట్టారు.

పారిశ్రామిక అభివృద్ధి ఎక్కడ..?

రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధిని పూర్తిగా పక్కన పెట్టేశారని రామచంద్ర యాదవ్ విమర్శించారు. ఇన్వెస్టిమెంట్ సమ్మిట్ల పేరిట లక్షల కోట్ల రూపాయల ప్రకటనలు ఇచ్చారనీ, రూ.13 లక్షల కోట్ల రూపాయల ఇన్వెస్టిమెంట్ లు వస్తాయని అర్భాటంగా ప్రకటించుకున్నారనీ, కానీ రూ. 13 లక్షల రూపాయల ఇన్వెస్ట్ మెంట్ లు కూడా రాని పరిస్థితి ఉందన్నారు. దీనికి కారణం రాష్ట్రం పారిశ్రామిక అభివృద్ధికి అనుకూలంగా లేదని కాదనీ రాష్ట్రంలో అన్ని రకాల వనరులు ఉన్నప్పటికీ ప్రభుత్వ దోపిడీ, పెద్దల దోపిడీ, వేధింపుల వల్ల కావచ్చు కొత్త కంపెనీలు, పరిశ్రమలు వెనుకడుగు వేస్తున్నాయన్నారు.

"రాష్ట్రం బాగుపడాలని, యువత భవిష్యత్తు మెరుగుపడాలని" భారత చైతన్య యువజన పార్టీ ఒక ప్రత్యేక ప్రణాళిక తీసుకురావడం జరిగిందన్నారు. వీటిని పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించడం జరిగిందని చెప్పారు. యువత కోసం ప్రత్యేకంగా మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయడం ద్వారా అయిదు సంవత్సరాల ప్రణాళిక ఏర్పాటు చేసి ప్రతి జిల్లాలో డిగ్రీ చేసిన విద్యార్థికి ప్రత్యేక స్కిల్ డవలప్ మెంట్ సెంటర్ ల ద్వారా ఉద్యోగం వచ్చే వారికి శిక్షణ సదుపాయాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఏటా కనీసం వెయ్యి స్టార్టప్ కంపెనీలను తీసుకురావడం ద్వారా 50 వేల నుండి లక్ష మంది యువతీ యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. చైనా తరహా పారిశ్రామిక ప్రణాళిక ఏపీలో తీసుకువస్తామని తెలిపారు.

రాబోయే రోజుల్లో 175 నియోజకవర్గాల్లో పార్టీని బలోపేతం చేస్తామని చెప్పారు రామచంద్రయాదవ్. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన తర్వాత ఎన్ని స్థానాల్లో పోటీ చేయడం జరుగుతుందని అనే విషయాలను వెల్లడిస్తామన్నారు. 2024 ఎన్నికల్లో మాత్రం తమ పార్టీ కీలక భూమికను పోషిస్తుందని వెల్లడించారు. వైసీపీ సర్కార్ మళ్లీ అధికారంలోకి వచ్చే పరిస్థితి లేదని స్పష్టం చేశారు.

# ధర్మవరంలో 13వేల దొంగ ఓట్లను తొలగించండి

**తాడిమర్రి మండలంలో క్రషర్ మిషన్ ఏర్పాటును నిలిపివేయండి**

**శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ కు పరిటాల శ్రీరామ్ విజ్ఞప్తి**

**జిల్లేడుబండ ప్రాజెక్టు, తాడిమర్రిలో కూల్చివేసిన ఇళ్లకు పరిహారంపై కూడా కలెక్టర్ కు వినతి**

**సానుకూలంగా స్పందించిన కలెక్టర్..**

**విచారించి చర్యలు తీసుకుంటామని హామీ**



**ధర్మవరం : ఆగస్టు 21**

ధర్మవరం నియోజకవర్గంలో సుమారు 13వేల దొంగ ఓట్లను ఓటర్ జాబితాలో చేరుస్తున్నారని.. దీనికి అడ్డుకట్ట వేయాలని టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలోని పలు అంశాల మీద శ్రీరామ్ సోమవారం శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ అరుణ్ బాబును కలిశారు. ముఖ్యంగా నాలుగు అంశాలపై కలెక్టర్ కు వినతి అందజేశారు. ఇందులో మొదటి అంశాన్ని పరిశీలిస్తే... తాడిమర్రి మండలం పిన్నదరి గ్రామ పంచాయతీ పరిధిలో కంకర క్వారీ, క్రషర్ మిషన్ అనుమతులు రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. గ్రామ ప్రజలకు ఎటువంటి సమాచారం లేకుండా, ప్రజల అభిప్రాయాన్ని సేకరించకుండా సుమారు 3 హెక్టార్ల విస్తీర్ణంలో అధికార పార్టీ నాయకుల ఆదేశం మేరకు రెవెన్యూ అధికారులు కంకర క్వారీ మరియు కంకర క్రషర్ మిషన్ ఏర్పాటు చేసుకోవడానికి అనుమతులు మంజూరు చేసినట్లు వివరించారు. ఇక్కడ క్వారీ మరియు క్రషర్ మిషన్ ఏర్పాటు చేస్తే క్వారీలో బ్లాస్టింగ్ చేసినపుడు పంటపొలాల్లో పనిచేస్తున్న కూలీలు ప్రమాదానికి గురవడంతో పాటు , రైతుల పంట పొలాల్లోని డ్రిప్, స్ప్రింక్లర్లు, వ్యవసాయ మోటర్లు కూడా నాశనం అవుతాయన్నారు. క్రషర్ చేసినపుడు విపరీతంగా ధూళి, చిన్న ఇసుక రేణువులు గాలిలో కలసి పంట పొలాల మీద పడి పంట ఎదుగుదలకు ఆటంకం కలిగి పంటలకు తెగులు సోకి పంటలు పండకుండా పోతాయన్నారు. రైతులు దీనిని వ్యతిరేకిస్తున్నారని శ్రీరామ్ వివరించారు. అదే విధంగా పురాతనమైనటువంటి అక్కమ్మగార్ల గుడి ఈ కొండలో ఉందని... ఇక్కడ పది గ్రామాల ప్రజలు నిత్యం పూజలు మరియు తరచు జాతర్లు జరుగుతూ ఉంటాయి క్వారీ వలన గుడి ధ్వంసం అవుతుందని ఈ పది గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్త పరుస్తున్నాట్లు చెప్పారు.

దొంగ ఓట్లను అరికట్టండి

2023వ సంవత్సరం, జనవరి 5వ తేదీన వెల్లండించిన ఓటరు జాబితా ప్రకారం.. నియోజకవర్గంలోని 287పోలింగ్ బూత్ లలో ఓటరు జాబితాను టీడీపీ బీఎల్ఏలు పరిశీలించారని.. ఇందులో డబుల్ ఓట్లను, మరణించిన వారి ఓట్లను, శాశ్వతంగా వలస వెళ్లిన వారి ఓట్లను చేర్చినట్టు గుర్తించారన్నారు. ఈ వివరాలను శ్రీరామ్ కలెక్టర్ కు అందజేశారు. అధికారుల ద్వారా పరిశీలించి, ఓటర్ జాబితాలో ఉన్న డబుల్ ఓట్లను, మరణించిన వారి ఓట్లను, శాశ్వతంగా వలస వెళ్లిన వారి ఓట్లను తొలగించాలని విజ్ఞప్తి చేశారు. లేని పక్షంలో ఇది అధికారపార్టీ నాయకులు దొంగ ఓట్లుగా మలుచుకుంటారన్నారు.

జిల్లేడు బండ ప్రాజెక్టు నిర్వాసితులకు న్యాయం చేయండి

మరోవైపు ముదిగుబ్బ మండల పరిధిలోని గుడ్డంపల్లి తాండా సమీపంలో నిర్మిస్తున్న జిల్లేడు బండ రిజర్వాయర్ వలన సుమారు 2500 ఎకరాల భూములు ముంపునకు గురి అవుతున్నాయని.. సంబంధిత రైతులకు సరైన పరిహారం ఇవ్వలేదని శ్రీరామ్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం భూసేకరణకు సంబంధించిన విధివిధానాలను అనుసరించకుండా, గ్రామ సభలు నిర్వహించకుండా, రైతులకు ఒక ఎకరాకు ఎంత నష్టపరిహారం చెల్లిస్తారు అని తెలియచేయకుండా ప్రధాన ప్రాజెక్ట్ నిర్మాణం చేపడుతున్నారన్నారు. కావున దీనిపై విచారణ చేసి..ఈ ప్రాజెక్టు పరిధిలో ఎన్ని వేల ఎకరాల భూములు అవసరం అన్నది తెలిపి, గ్రామ సభలు నిర్వహించి, సేకరించిన ప్రతి ఎకరాకు నష్టపరిహారం నిర్ణయించి రైతులకు చెల్లించాలన్నారు.

తాడిమర్రిలో ఇళ్లు కోల్పోయిన వారికి పరిహారం ఇవ్వండి

తాడిమర్రి మండల కేంద్రంలో ఉన్న ప్రధాన రహదారి విస్తరణ పేరుతో 86 మంది ఇళ్లు కూల్చివేశారని.. వారు రోడ్డున పడేలా చేశారన్నారు. వీరికి ప్రభుత్వం ఎలాంటి నష్టపరిహారం అందజేయలేదని.. కలెక్టర్ కు వివరించారు. పంచాయతీ వారు ఆర్.అండ్.బి వారు పరిహారం విషయంలో అసత్యాలు చెబుతూ.. ఒకరిపై ఒకరు చెప్పుకుంటూ బాధితులకు అన్యాయం చేస్తున్నారన్నారు. ఈ విషయాన్ని పరిశీలించి స్థానిక రెవెన్యూ అధికారులతో పూర్తి సమాచారం సేకరించి వ్యాపార, నివాస గృహాలు కోల్పోతున్న బాధితులకు పరిహారం మంజూరు చేయించడంతో పాటు వారికి వేరే ప్రాంతంలో ఇళ్ల పట్టాలు మంజూరు చేయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ నాలుగు అంశాల మీద కలెక్టర్ సానుకూలంగా స్పందించారని.. విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్టు శ్రీరామ్ వివరించారు.

# "స్పందన" పిర్యాదులను మొదటి ప్రాధాన్యత గా పరిష్కరించండి

**పుట్టపర్తి : ఆగస్టు 21:**



శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రం, పుట్టపర్తిలోని జిల్లా పోలీసు కార్యాలయం నందు, జిల్లా ఎస్పీ : %ం.జ%.మాధవ్ రెడ్డి ఐపీఎస్ నేడు నిర్వహించిన "స్పందన" కార్యక్రమంలో అర్జిదారుల నుండి 39 పిటీషన్లు స్వీకరించారు. జిల్లా నలుమూలల నుండి జిల్లా పోలీసు కార్యాలయంనకు విచ్చేసిన ప్రజల సమస్యలను ఎస్పీ గారు క్షుణ్ణంగా విని ప్రతీ పిటీషనర్ తో స్వయంగా మాట్లడి, వారి యొక్క సమస్యను అడిగి తెలుసుకొని, వారి ముందే సంబంధిత స్టేషన్ అధికారి కి ఫోన్ చేసి సమస్య పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్పందన పిర్యదులను మొదటి ప్రాధాన్యత గా తీసుకొని సమస్యను త్వరగా పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వృద్ధులు, వికలాంగులు నడవలేని స్థితి లో ఉన్న వారి దగ్గరికి స్వయంగా ఎస్పీ గారే వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

"స్పందన" కార్యక్రమం లో ఎక్కువగా రస్తావివాదాలు, కుటుంబ కలహాలు, అదనపు కట్నం కోసం భర్త/అత్తారింటి వేదింపులు, ఉద్యోగ మోసాలు, భూవివాదాలు, ఆర్థిక మొసాలు, సైబర్ నేరాలు, సంబంధిత సమస్యలతో ఎస్పీ కార్యాలయానికి వచ్చారు. పోలీసు పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని స్పందన పిర్యదుల పట్ల నిర్లక్ష్యం గా వ్యవహరించరాదని ఎస్పీ గారు సంబంధిత స్టేషన్ పోలీసు అధికారులకు ఫోన్ లో ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ఎస్పి గారితో పాట, అదనపు ఎస్పీ %చీ%.విష్ణు, లీగల్ అడ్వైజర్ సాయి నాథ్ రెడ్డి , దిశ %ఙూా% వరప్రసాద్ మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఈక్రాప్ బుకింగ్ వేగవంతం చేయాలి

**జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్**

**అనంతపురం : ఆగస్టు 21**



జిల్లాలో ఖరీఫ్ సీజన్ లో చేపట్టిన ఈక్రాప్ బుకింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని విసి హాల్ నుంచి ఈక్రాప్ బుకింగ్, పిఎం కిసాన్, సివిల్ సప్లయిస్, రీసర్వే, నాడు-నేడు, ఉపాధి హామీ, స్పందన గ్రీవెన్స్, తదితర అంశాలపై ఆర్డీవోలు, నియోజకవర్గ, మండల స్థాయి ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు, తహసీల్దార్ లు, మున్సిపల్ కమిషనర్ లు, తదితరులతో జాయింట్ కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఈక్రాప్ బుకింగ్ ప్రక్రియను సెప్టెంబర్ 15వ తేదీలోపు పూర్తి చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో పొలాలకు అధికారులు వెళ్తున్నారా లేదా అనేది పరిశీలించాలని, రైతు భరోసా కేంద్రాల పరిధిలో ఈక్రాప్ బుకింగ్ ను పక్కాగా నమోదు చేయాలన్నారు. పిఎం కిసాన్ పథకానికి సంబంధించి పోర్టల్ లో రైతుల వివరాలు అప్డేట్ చేయాలన్నారు. అర్హులైన వారికి బియ్యం కార్డులను గడువులోపు అందించాలని, ఇందుకు సంబంధించి 26 అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఏలో పెండింగ్లో ఉన్నాయని, వాటిని త్వరగా పరిష్కరించాలన్నారు. జిల్లాలో ఎంపిక చేసిన గ్రామాల్లో రీ సర్వేను పకడ్బందీగా చేపట్టాలని, చిన్న చిన్న ఫిర్యాదులు కూడా రాకుండా సకాలంలో రీసర్వే పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత భవన నిర్మాణాలైన గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వైయస్సార్ హెల్త్ క్లినిక్స్ నిర్మాణాలు వేగంగా చేపట్టాలన్నారు.


ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సిపిఓ ప్రశాంత్ కుమార్, వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ నాగరాజారావు, పిఆర్ ఎస్ఈ భాగ్యరాజ్, సర్వే ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి రూప్లనాయక్, డిటిడబ్ల్యుఓ అన్నాదొర, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఇషాన్ బాషా, డిఆర్డిఏ పిడి నరసింహారెడ్డి, మెప్మా పీడీ విజయలక్ష్మి, డ్వామా పిడి వేణుగోపాల్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్ల నిర్మాణ పనులకు భూమి పూజ చేసి పనులు ప్రారంభించిన మంత్రి ఉషాశ్రీచరణ్

**కళ్యాణదుర్గం : ఆగస్టు 21 :**



నేడు కళ్యాణదుర్గం మండల పరిధిలోని పాత చెరువు గ్రామంలోని వై.యస్.ఆర్ - జగనన్న కాలనీలో నూతన గృహ నిర్మాణ ప్రారంభ మహోత్సవంలో భాగంగా ఇళ్ల స్థలాల వద్ద ఇళ్ల నిర్మాణం పనులకు భూమిపూజ చేసి, జగనన్న కాలనీలో నూతన బోర్ ను ప్రారంభించిన అనంతరం గోళ్ళ కటవ ఆంజనేయస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి కే.వి.ఉషాశ్రీచరణ్













Printed, Published & Owned by K.Umadevi And Printed at Varadhi Publications,D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh.Published at D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh. EDITOR :K.Umadevi ,
e mail ID : b.nagaseshu47@gmail.com cell No:9985509053 RNI/APTEL/2021/80950